0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23

visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారం

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 233 విశాఖపట్నం, 30 జూన్ 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

ప్రభుత్వమే దిగివచ్చింది

టమాటానా మజాకానా!

కూరగాయల ధరలు మండిపోతున్నాయి. ముఖ్యంగా అయితే సామాన్యులకు చిక్కను అంటోంది. దీంతో ప్రజల ఇబ్బందులు అర్థం చేసకున్న జగన్ సర్కార్ అధిక ధరల నుంచి ఉపశమనం కలిగించేందుకు రెడీ అయ్యింది.

పందు చాలా ఎర్రగా ఉంటుంది. అది వేస్తే వంట కమ్మగా ఉంటుంది. అది లేకపోతే ఏదో వెలితి. పోనీ వేద్దామంటే అందని ద్రాక్షతో పోటీ పడుతోంది. అది లేకుండా కూర కాదు కదా చారు కూడా చేయలేం. కూరల్లో దాని డిమాండ్ అటు వంటిది. అదేమో ఇప్పుడు కొండలపై రేటు రేస్ పెట్టినట్లు ఎగబాకుతూనే ఉంది. ఎంత బతిమాలినా దిగి రావట్లేదు. బుజ్జగించినా మాట వినట్లేదు. పైగా మొండికేస్తోంది.

(మిగతా 2లో)

విశాఖలో మరో కిడ్నాప్

- బాధితురాలు కేకలు వేయడంతో కార్లో నుంచి తోసేసి పరారీ
- భార్యాభర్తల్ని వాహనాల్లో తరలించిన నిందితులు
- కేసు దర్యాప్తు చేపట్టిన ఫోర్త్ టౌన్ పోలీసులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ ఎంపీ ఎంపీవీ సత్యనారాయణ కుటుంబం కిడ్నాప్ ఉదాంతం ముగిసి నెల కూడా కాకముందే మరో కుటుంబం కిడ్నాప్ జరిగింది. శ్రీనివాస్ అనే విశాఖ రియల్ ఎస్టేట్ వ్యాపారిని, అతని భార్య లక్ష్మిని కొందరు దుండగులు కిడ్నాప్ చేశారు. అయితే పిరిద్దరినీ బలవంతంగా విజయవాడకు తరలించాలనుకున్న దుండగులు మార్గమధ్యంలోనే మనసు మార్చుకుని రియల్టర్ భార్య లక్ష్మిను దించేశారు. అందిందే అవకాశం అనుకున్న ఆమె వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చింది.

శ్రీనివాస్ భార్య లక్ష్మి తెలిపిన సమాచారం మేరకు రంగంలోకి దిగిన కాకినాడ పోలీసులు కిడ్నాపర్లను అన్నవరం వద్ద అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని విశాఖ నాలుగో టౌన్ పోలీస్ స్టేషన్‌కి

(మిగతా 2లో)

రాష్ట్ర ప్రజల క్షేమమే చంద్రబాబు ధ్యేయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రజల క్షేమమే చంద్రబాబు నాయుడు ధ్యేయం అని శాసనసభ మాజీ సభ్యులు దక్షిణ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ గండి బాబ్జి అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రారంభించిన 'భవిష్యత్తుకి గ్యారంటీ' బస్సు యాత్రలో భాగంగా గురువారం దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జ్ గండి బాబ్జి నేతృత్వంలో జ్ఞానపురం ఎర్రి మాంబ ఆలయంలో అమ్మవారికి పూజలు చేసి యాత్ర ప్రారంభించారు. ఆలయం వద్ద నుండి వైసీపీ ప్రభుత్వం మూసివేసిన సెయింట్ పీటర్ ఎయిడెడ్ పాఠశాల వద్దకు వెళ్లి స్వీయ చిత్రం తీసుకున్నారు. అక్కడి నుండి చెత్త పేరుకుపోయిన ఎర్రి గెడ్డ వద్దకి వెళ్లి స్వీయ చిత్రం తీసుకొవటం జరిగింది. అక్కడి నుండి బయలుదేరి పూర్ణ మార్కెట్ చేరుకొని దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని, జగదాంబ కూడలి మీదుగా జిల్లా పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా ఈ రాష్ట్ర ప్రజలు ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారని, సంక్షేమం కుంటు పడిందని, రాష్ట్ర ప్రజల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని వారి సంక్షేమాన్ని కాంక్షిస్తూ రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్ గ్యారంటీ బస్సు అనన్న చంద్రబాబు నాయుడు ప్రారంభించారని చెప్పారు. బస్సు యాత్రలో మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణ మూర్తి, కొంక్రు మురళీ మోహన్, జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీలు దువ్వారపు రామారావు, వేపాడ చిరంజీవి రావు, శాసనసభ మాజీ సభ్యురాలు కోళ్ల లలిత కుమారి, ఇన్చార్జిలు పి వి జి కుమార్, కోరాడ రాజబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, రాష్ట్ర నాయకులు ఎంవీవి ప్రసాద్, వివిఎస్ మూర్తి యాదవ్, కార్పొరేటర్ గొల్లగాని వీరారావు బుజ్జి, గోడి నరసింహ చారి, కేదారి లక్ష్మి, రాజమండ్రి నారాయణ, గాదు అప్పలనాయుడు, చిక్కాల విజయబాబు, గండి రవికుమార్, విలూరి చక్రవర్తి, పి.వి.రమణరావు,

(మిగతా 2లో)

మణిపుర్‌లో రాహుల్ గాంధీ, రాష్ట్రపతి పాలన విధించాలంటున్న కాంగ్రెస్

హింసాత్మకంగా మారిన ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పర్యటిస్తున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆయన గురువారం మణిపుర్ రాజధాని ఇంఫాల్ చేరుకున్నారు.

హింస కారణంగా ఆశ్రయం కోల్పోయి సహాయక శిబిరాల్లో తలదాచుకుంటున్న నిరాశ్రయులను రాహుల్ గాంధీ పరామర్శించారు. ప్రజా సంఘాల నేతలతో రాహుల్ భేటీ అయ్యారు.

గత రెండు నెలలుగా మణిపుర్‌లో హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయి. మెయితెయ్, కుకీ తెగల మధ్య ఘర్షణలతో హింస చెలరేగింది. ఇప్పటి వరకూ ఈ ఘర్షణల్లో వంద మందికిపైగా చనిపోయారు. సుమారు 400 మంది గాయాలపాలయ్యారు.

రెండు నెలలుగా హింస చెలరేగుతున్నప్పటికీ ప్రభుత్వం కనీసం స్పందించలేదని కాంగ్రెస్ నేతలు విమర్శలు చేస్తున్న నేపథ్యంలో ఉన్నతాధికారులతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

(మిగతా 2లో)

శేష పాన్పు అవతార రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చిన జగన్నాథ స్వామి

నేడు జగన్నాథ స్వామి తిరుగు రథయాత్ర

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీ క్షేత్ర స్వరూపుడు జగన్నాథ స్వామి "శేష పాన్పు అవతారం" రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. విశాఖ పాత నగరం టౌన్ కొత్త రోడ్‌లో ఉన్న శ్రీ జగన్నాథ స్వామి దేవస్థానం వార్షిక రథోత్సవ మహోత్సవాలు పురస్కరించుకొని టర్నర్ చౌట్రీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన జగన్నాథ స్వామి దశావతారాల ముగింపు ఉత్సవాల్లో భాగంగా గురువారం సుభద్ర బలభద్ర సమేత జగన్నాథుని లక్ష్మీనారాయణ శేష పాన్పు అవతారంలో సుందరంగా అలంకరించారు. ఉదయం జగన్నాథ స్వామికి మేలు కొలువు, నాదస్వర విన్యాసం, నిత్య పూజ ఉభయ దాతల గోత్రనామాలతో పూజాధికాలు నిర్వహించారు. జగన్నాథ స్వామి ప్రార్థన గాన సంఘంచే ప్రార్థన తరంగిణి కార్యక్రమం, లలిత సహస్రనామ పారాయణ నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థానం ఈవో టీ. రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గురువారం శేషపాన్పు అవతారంతో జగన్నాథ స్వామి అవతార ఉత్సవాలు ముగిశాయని తెలిపారు. 30న శుక్రవారం ఉదయం 10 గంటల ఐదు నిమిషాలకు జగన్నాథ స్వామిని తిరుగు రథయాత్రకు రథంపై అధిష్ఠించడం జరుగుతుందన్నారు. సాయంత్రం వరకు రథంపై ఉన్న జగన్నాథ స్వామిని భక్తులు దర్శనం చేసుకుంటారని,

(మిగతా 2లో)

నగరంలో మరిన్ని బస్సు స్టాప్‌ల ఆధునీకరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలో మరిన్ని బస్సు స్టాప్‌ల ఆధునీకరణ చేపడుతున్నట్లు జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ తెలిపారు. గురువారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 3, 4వ జోన్ పరిధిలోని దత్ ఐలాండ్, ద్రోణంరాజు సర్కిల్, జగదాంబ జంక్షన్, బీచ్ రోడ్‌లోని స్విమ్మింగ్ పూల్, వాల్తేరు లోని లాస్యన్స్ బే పార్క్ తదితర ప్రాంతాలలో పర్యటించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సుమారు రూ.4.62 కోట్లతో జివిఎంసి పరిధిలో 20 బస్ స్టాప్‌లను ఆధునీకరించడం జరుగుతుందన్నారు. జగదాంబ జంక్షన్ ఆధునీకరణతో పాటు బస్టాప్‌ను కూడా ఆధునికరించడానికి చర్యలు తీసుకున్నామన్నారు.

(మిగతా 2లో)

వైసీపీ మ్యానిఫెస్టో మోసాలపై పుస్తకం విడుదల చేసిన టీడీపీ

ఏపీలో వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల బాగోతంపై వాస్తవాలంటూ' టీడీపీ నివేదిక విడుదల చేసింది. 'ప్రకాశించని నవరత్నాలు-జగన్ మోసపు లీలలు' పేరిట టీడీపీ వాస్తవ పత్రం పేరుతో పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. వైసీపీ మేనిఫెస్టోలో 99 శాతం హామీలు అమలు చేశారనడం అవాస్తవమని అచ్చన్నాయుడు ఆరోపించారు. జగన్ పాదయాత్ర హామీలు 10 శాతం కూడా అమలు చేయ లేదని, నవరత్నాల హామీల్లో 25 శాతం కూడా అమలు చేయలేదన్నారు. ఫేక్ సీఎం ఫేక్ మాటలు - తప్పుడు ప్రచారంతో ప్రజలను జగన్ మోసం చేస్తున్నారని టీడీపీ నేతలు మండిపడ్డారు.

రైతు భరోసా కింద 12 హామీలు ఇచ్చి ఒక్కటీ అమలు చేయలేదన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద 8 హామీల్లో ఒక్కటీ అమలు కాలేదని, పింఛన్ల పెంపు కింద ఇచ్చిన 3 హామీల్లో 2 అమలు కాలేదన్నారు.

అమ్మఒడి కింద ఇచ్చిన 2 హామీల్లో రెండూ అమలు కాలేదని, పేదలందరికీ ఇళ్లు పేరిట ఇచ్చిన 5 హామీల్లో 5 అమలు కాలేదని, బోధనా రుసుముల చెల్లింపు కింద ఇచ్చిన 2 హామీల్లో ఒక్కటీ అమలు కాలేదన్నారు.

వైఎస్సార్ జలయజ్ఞం

(మిగతా 2లో)

టీ.టీ.డీ దేవస్థానంలో 8 సంవత్సరాల వేదపఠనం

మద్దికొండ, బెహరా వంశీయుల ప్రతిష్ఠ పెంచిన శ్రీ రామ మూర్తి శర్మ

నర్సీపట్నం (రూరల్), (విశాఖ సమాచారమ్): గొలుగొండ మండలం కే. డీ పేట గ్రామానికి చెందిన మద్దికొండ రామ మూర్తి కరణం మనవడు మద్దికొండ శ్రీ రామ మూర్తి శర్మ (శ్రీరామ్) టీ.టీ.డీ దేవస్థానం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తూన్న తుమ్మలగుంట వేదపాఠశాలలో 8 సంవత్సరాలు వేదపఠనం అభ్యసించి ఉత్తీర్ణత పొంది మొదటి స్థానం సంపాదించారు. శ్రీ రామ మూర్తి శర్మకి తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్జిక్యూట్ అధికారి ఏ.వి ధర్మారెడ్డి చేతుల మీదుగా చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో వేదపఠన ఉత్తీర్ణత పత్రం మరియు 3 లక్షల రూపాయల పారితోషిక చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణ విద్యార్థి స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ తాను కే. డీ పేటలో ఇంగ్లిష్ మీడియంలో 5 వ తరగతి వరకు చదువుకున్నాను అని తనకు బ్రాహ్మణ్యం మీద, వేదపఠనం మీద ఉన్న ఆసక్తితో తన తాత గారు అయిన బెహరా యర్రంరాజు ప్రోత్సాహంతో తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్వహించిన వేదపఠన పాట పరీక్షల్లో పాల్గొని ఉత్తీర్ణత సాధించానని అప్పటి నుంచి 8 సంవత్సరాలు తుమ్మలగుంట పాఠశాలలో వేద విద్యను అభ్యసించి ఉత్తీర్ణత సాధించానని తెలిపారు. తనకు అన్ని విధాలా సహకరించి ప్రోత్సహించిన పాఠకుల గురువర్యులు లింగాల సుబ్రమణ్యం శర్మ గారికి జీవితాంతం రుణపడి ఉంటానని ఆయన తెలిపారు. తన విజయం వెనక తన తల్లిదండ్రులే కాకుండా నాన్నమ్మ, మేనమామలు, మేనత్తలు,బాబాయిలు, పిన్నులు ఉన్నారని చెప్పారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామస్థులు మాట్లాడుతూ మా చుట్టు పక్కల పరిసర ప్రాంతాలలో వేదం అభ్యసించి టీ.టీ.డీ ద్వారా ఉత్తీర్ణత

(మిగతా 2లో)

ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుడు వాసుపల్లి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆపదలో ఉన్నవారికి సకాలంలో ఆదుకొనే ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే వాసుపల్లి.

వైస్సార్సీపీ కార్యకర్తలకు అండగా ఎమ్మెల్యే వాసుపల్లి సేవలు అమోఘం. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవకై పరితపించే నాయకుడు ఆయన. అనారోగ్యంతో బాధపడుతున్నవారిని పరామర్శించి వారికి ధైర్యం చెప్పూ, వారికి మందుల ఖర్చుల నిమిత్తం ఆర్థిక చేస్తున్నారు. ప్రజాదర్బార్‌లో వచ్చిన మెడికల్ ట్రీట్మెంట్ సమస్యలకు పరిష్కారం దిశగా వారి ఇండ్లకు వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

5,000/-లు 27వార్డ్ దొండపర్తి, రామాలయం వీధిలో నివసించే చల్లా సాయిరాం రెడ్డి వయస్సు 53 సంవత్సరాలు. వైస్సార్సీపీ కార్యకర్త సుగర్ వ్యాధి వలన ఎడమ కాలు కొంతభాగం తీసేసారని జీవనోపాధి లేక ఇబ్బందిగా ఉందని ప్రజాదర్బార్‌లో వారి కుటుంబ సభ్యులు విన్నవించగా నేడు వారి ఇంటికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకొని తన సొంత నిధుల నుండి రూ. 5,000/-లు ఆర్థిక సహాయం చేయడమే కాకుండా కింగ్ జార్జ్ హాస్పిటల్‌లో మెరుగైన వైద్యం చేయిస్తామని హామీ ఇచ్చారు.

27వార్డ్ దొండపర్తి, పాలికల వీధిలో నివసించే 12 సంవత్సరాల చెల్లూరు రోహిత మహి కొన్ని నెలల నుండి ఆర్థరిటీస్ వ్యాధి మరియు నరాల బలహీనతతో బాధపడుతున్నారని, ఒక్క అవయవం పాదవుతోందని, క్రమేపి పాప పెరుగుదల క్షీణించి,

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

ప్రభుత్వమే దిగివచ్చింది

రోజురోజుకూ ఆకాశమే హద్దుగా దూసుకెళ్తోంది. ఇంతకీ ఎవరో తెలుసా? బుజ్జబుజ్జగా ఉండే ఎర్రని టమాటా.

అవునండీ ఈ మధ్య టమాటా ఎక్కడలేని బిల్లవ్వు ఇస్తోంది. దానికే కొమ్ములొచ్చినట్లు తెగ బడాయి పడుతోంది. వంద కొడితే కానీ. ఇంటికి రానని బెట్టు చేస్తోంది. రైతు మార్కెట్‌లోనే వంద కొట్టాలంటోంది. బయటైతే అసలు నా గురించి తలుచుకోకండి. నేనున్నానని మరిచిపోండని కరాఖండీగా చెబుతోంది. ఈ డిమాండ్ తట్టుకోలేక ఏపీ గవర్నమెంట్ రైతు బజార్లలో సబ్సిడీ టమాటా ఇవ్వాలని నిర్ణయించింది. టమాటాలను రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేసి రైతుబజార్లలో కేజీ రూ.50కే అందుబాటులో ఉంచుతోంది. చూశారా టమాటా దెబ్బకు ప్రభుత్వమే దిగొచ్చింది.

టమాటా ఒక్కటే కాదండోయ్ పచ్చిమిర్చి, అల్లం, ఇతర కూరగాయలు కూడా ఎప్పుడో ఎవరెస్ట్ ఎక్కేశాయి. ఎక్కినవి గమ్మున ఉండకుండా టమాటాను కూడా వెక్కిరిస్తున్నాయట. అందుకే టమాటా కూడా నాదీ మీ బాటే అంటూ ఎగబాకుతూనే ఉంది. ప్రభుత్వం పుణ్యమా అని సబ్సిడీతో దొరుకుతోంది లేదంటే ఇంకేమైనా ఉండా.

విశాఖలో మరో కిడ్నాప్

తరలించారు. శ్రీనివాస్ దంపతులను కిడ్నాప్ చేయడానికి కారణాలను తెలుసుకునే నేపథ్యంలో కిడ్నాపర్లను పోలీసులు విచారించగా. విస్తుపోయే నిజాలు తెలిశాయి. శ్రీనివాస్ అంతకముందు విజయవాడలో ఎంతో మంది నుంచి డబ్బులు తీసుకుని విశాఖకు మకాం మార్చాడని, ఇంకా 2021 అతనిపై విజయవాడ పటమట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదై జైలుకు వెళ్లాడని తెలిసింది.

అలాగే జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత విశాఖలోని మరో రియల్ ఎస్టేట్ సంస్థలో ఏజెంట్‌గా శ్రీనివాస్ చేరాడని పోలీసులు తమ విచారణలో తెలుసుకున్నారు. అయితే విశాఖ పోలీసులు దర్యాప్తు జరుపుతున్న ఈ కిడ్నాప్ కేసులు పూర్తి వివరాలు ఇంకా తెలియరావాల్సి ఉంది.

రాష్ట్ర ప్రజల క్షేమమే చంద్రబాబు ధ్యేయం

పలిశెట్టి తాతాజి ఉరుకూటి దెవిడ్ నక్క లక్ష్మణ్ రావు గనగళ్ల సత్య, పుక్కుల రాజేశ్వరి పంపని రాజ్యలక్ష్మి మజ్జి త్రివాధరావు ఇరోతి చినకుమార్ పాడుగు కుమార్ అనమరి మధు పెద్దపన కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

మణిపూర్‌లో రాహుల్ గాంధీ, రాష్ట్రపతి పాలన విధించాలంటున్న కాంగ్రెస్

సమిక్ష నిర్వహించారు.

హింస చెలరేగిన తర్వాతి నెలలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా మణిపుర్‌లో పర్యటించారు. పరిస్థితులను సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. అయినప్పటికీ నేటికీ హింసాత్మక ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి.

శాంతిభద్రతలను కాపాడడంలో విఫలమైనందుకు మణిపుర్ బీజేపీ ముఖ్యమంత్రి ఎన్ బిరేన్ సింగ్ రాజినామా చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో రాహుల్ గాంధీ పర్యటిస్తుండడం ప్రాధాన్యం సంతరించుకుంది.

సీఎం బిరేన్ సింగ్ రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించలేక పోయారని, పరిస్థితులను సాధారణ స్థితికి తీసుకురాలేక పోయారని కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నారు.

రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. మణిపుర్‌లో చెలరేగిన హింస కారణంగా 60 వేల మందిని సహాయక శిబిరాలకు తరలించారు. హింసాత్మక ఘటనలు జరగకుండా సుమారు 40 వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. అయినప్పటికీ మణిపుర్‌లో పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగానే ఉంది.

శేష పాన్పు అవతార రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చిన జగన్నాథ స్వామి

సాయంత్రం 5:10 నిమిషాలకు రథంపై కొలువైన బలభద్ర సుభద్ర దేవి సమేత జగన్నాథ స్వామి దేవతామూర్తులను తిరుగు రథయాత్ర అత్యంత వైభవంగా నిర్వహిస్తామన్నారు. టర్నర్ చౌట్రీ జంక్షన్ నుంచి టౌన్ కొత్త రోడ్డు రథంపై కొలువైన జగన్నాథ స్వామిని దేవస్థానం వరకు వేద పండితుల పారాయణం, భక్తుల జగన్నాథ స్మరణతో, మేళతాళాలతో, మంగళ వాయిద్యాలతో, బాణాసంచ కాల్పులతో స్వామి తిరుగు రథయాత్ర వైభవంగా నిర్వహిస్తామన్నారు. జగన్నాథ స్వామి దశావతార అలంకారాలకు, స్టేజ్ అలంకారానికి, ఇతర సహాయ సహకారాలు అందించిన సీఎంఆర్ అధినేత మాఊరి వెంకటరమణకు ఈ సందర్భంగా ఈవో కృతజ్ఞత పూర్వక ధన్యవాదాలు తెలిపారు. వచ్చేనెల జూలై 13న గురువారం మధ్యాహ్నం 12 గంటలకు వెల్నెర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత, ఏపీ స్టేట్ ఉడబ్ల్యూబడిసి వైర్మన్ డాక్టర్ మల్ల విజయప్రసాద్ అరుణ కుమారి దంపతుల ఆర్థిక సహాయంతో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఈవో తెలిపారు.జగన్నాథుని అవతార ఉత్సవాలలో పది రోజులు పాటు దాతల సహాయంతో నిత్యాన్నదానం ప్రతిరోజు మధ్యాహ్నం నిర్వహించినట్లు తెలిపారు. గురువారం సాయంత్రం 6 నుంచి 7.30 వరకు శ్రీ శ్రీ మ్యూజిక్ వారిచే బాల లీలామృతం, అనంతరం శ్రీహరి సంకీర్తన సేవా సంస్థ, అన్నమయ్య గీతాంజలి ప్రధాన కార్యదర్శి ఎం వి రాజశేఖర్ సారథ్యంలో అన్నమాచార్య సంకీర్తనలు ఉంటాయన్నారు.

నగరంలో మేరిన్న బస్సు స్టాప్‌ల ఆధునీకరణ

డ్రోణంరాజు సర్కిల్, దత్తయిలాండ్ లో జంక్షన్ ల ఆధునీకరణకు చర్యలు చేపట్టామన్నారు. ఆర్కే బీచ్ ఆక్వా స్పోర్ట్స్ స్విమ్మింగ్ పూల్ పనులు పరిశీలించి అధికారులకు కొన్ని సూచనలు చేస్తూ పనులు త్వరతిగన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలన్నారు. అనంతరం లాస్యన్స్ బే పార్కును పరిశీలించి ఇకో-వైజాగ్ లో భాగంగా పాడైన వస్తువులు వ్యర్థాలతో రీసైక్లింగ్ పద్ధతిలో పిల్లలు ఆడుకునేందుకు ఆట వస్తువులను ఏర్పాటు చేసేందుకు స్థల పరిశీలన చేశారు.

ఈ పర్యటనలో డిడిహెచ్ దామోదర్ రావు, పర్యవేక్షక ఇంజనీర్లు వినయ్ కుమార్, వేణుగోపాల్, రాజు, కార్యనిర్వాహక ఇంజనీర్లు దిలీప్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ మ్యానిఫెస్టో మోసాలపై పుస్తకం విడుదల చేసిన టీడీపీ

కింద ఇచ్చిన 3 హామీలకు 3 పెండింగ్‌లోనే ఉన్నాయని, మద్య నిషేధమంటూ ఇచ్చిన ఒక్క హామీ ఇంత వరకు అమలు కాలేదన్నారు. వైఎస్సార్ ఆసరా, చేయూత కింద 4 హామీల్లో 4 పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా మందుల కొరత లేకుండా చేశామన్నారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో పేదవాడికి సరైన వైద్యం అందుతుందా? అని నిలదీశారు. జగన్ చెప్పేవన్నీ అసత్యాలేనని ఒక్కటీ నిజం ఉండదన్నారు. ఎన్నికల ముందు చెప్పేది ఒకటి అధికారంలోకి వచ్చాక చేసేందొకటని, అమ్మఒడి కింద రూ.15 వేలు ఇస్తామని రూ.13 వేలు ఇస్తారా అని నిలదీశారు. రాష్ట్రంలో 84 లక్షల మంది పిల్లలు ఉంటే 42 లక్షల మందికే ఇస్తారా అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక తల్లికి వందనం కార్యక్రమం తీసుకొస్తామని ప్రకటించారు.

తల్లికి వందనం పేరుతో ప్రతి మహిలకు రూ.15 వేలు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఫించన్ రూ.200 ఉంటే రూ.1800 పెంచి రూ.2 వేలు ఇచ్చామని, టీడీపీ 74 లక్షల మందికి పింఛన్ ఇస్తే మీరు 62 లక్షల మందికి ఇస్తారా అని ప్రశ్నించారు. వైసీపీ వచ్చాక 10 లక్షల మందికి పింఛన్ తొలగించడం వాస్తవం కాదా అన్నారు. ఏవేవో సాకులతో పేదవాడి పథకాలన్నీ తీసేసి మోసం చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఆరోపించారు.

టీ.టీ.డీ దేవస్థానంలో 8 సంవత్సరాల వేదపఠనం

పత్రము,పారితోషకం పొందిన ఘనత శ్రీ రామ మూర్తి శర్మ కే దక్కిందని అంతే కాకుండా విద్య , యోగ్యత అర్హతలు కలిగిన శ్రీ రామ మూర్తి శర్మ దేవాదాయ, ధర్మాదాయ శాఖల ద్వారా ఏదైనా దేవాలయంలో పెర్మనెంట్ అర్చకులుగా నియమించాలని వారు కోరారు.

ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుడు వాసుపల్లి

వైస్సార్ ఆరోగ్య శ్రీ లో ట్రీట్మెంట్ కి అవకాశం లేకపోవుట వలన వైద్యం కొరకు చాలా డబ్బులు ఖర్చవుతున్నాయని మంగళవారం ప్రజాదర్బార్‌లో తెలియగానే నేడు వారి ఇంటికి వెళ్లి తన సొంత నిధుల నుండి 5,000/-లు ఆర్థిక సహాయం చేయడమే కాకుండా వైద్యం కొరకు ఖర్చు పెట్టిన డబ్బులు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తెప్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అక్కడున్న ప్రజలందరూ ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేసారు. బక్రీడ్ శుభాకాంక్షలు తెలుపుతూ ఇద్దరు ముస్లిం సోదరులకు చెరో రూ. 1,500/-లు చొప్పున మొత్తం రూ. 3,000/- లు ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారా లబ్ధి పొందిన వారు, వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి జీవితాంతం రుణపడి ఉంటామని సీఎం జగన్ మోహన్ రెడ్డికి మరియు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు 27వార్డ్ ప్రెసిడెంట్ నీలాపు సర్వేశ్వర రెడ్డి, స్టేట్ రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అమ్మాజీ, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు మధు, అనిల్, అశోక్, రాజా, ప్రకాష్, అంగటి కుమారి, మల్లేశ్వరి, టేకేటి లక్ష్మి, నాగరాజు, మణి, అప్పారావు వైస్సార్సీపీ కార్యకర్తలు, సచివాలయం కన్వినర్స్, గృహశాఖదులు తదితరులు హాజరయ్యారు.

పంచాంగం

శుక్రవారం 30-06-2023
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం గ్రీష్మరుతువు
ఆషాఢ మాసం

తిథి : శు. ద్వాదశి రా. 09.48
నక్షత్రం : విశాఖ ప. 01.26
వర్జ్యం : సా. 05.24 ల 06.58

వారాహికి, వరాహికి తేడా వివరించిన మంత్రి

భీమవరం: జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేపట్టిన వారాహి బస్సు యాత్ర పశ్చిమ గోదావరి జిల్లాలో కొనసాగుతోంది. జ్వరం వల్ల ఈ యాత్రకు తాత్కాలికంగా బ్రేక్ ఇచ్చిన ఆయన.. ఈ సాయంత్రం భీమవరం నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు.

పవన్ కల్యాణ్ చేసిన విమర్శలపై జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. పవన్ ఎక్కాక వారాహి కాస్తా వరాహిగా మారిందని ఎద్దేవా చేశారు. వారాహి అంటే అమ్మవారు అని, అమ్మవారి పేరు పెట్టిన వారాహిని వాహనంగా చేసుకోవడం తప్పని, దానిపై ఎక్కి ప్రయాణం చేస్తే అనర్థాలకు దారితీస్తుందని తాను గతంలోనే చెప్పానని గుర్తు చేశారు.

వరాహం అంటే పంది.. వారాహి అంటే శక్తివంతమైన దేవత అని అర్థం. ఎప్పుడైతే పవన్ వారాహి అనే దేవత పేరు చెప్పుకుని ఆ వాహనం ఎక్కాడో అప్పుడు అది పంది అయిపోయిందంటూ అంబటి అన్నారు. ఏ సమావేశానికి వెళ్లినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజకీయ వ్యాఖ్యలు చేస్తున్నారని, దీన్ని తప్పు పెట్టాల్సిన అవసరం లేదని చెప్పారు.

జగన్ వెంటనే దిగిపోవాలని పవన్ కల్యాణ్ కోరుకుంటున్నారని, అదే జరిగితే ఏమౌతుందో రాష్ట్ర ప్రజలకు తెలియదా? అని చెప్పుకొచ్చారు అంబటి. అమ్మఒడి, విద్యా దీవెన, రైతు భరోసా.. వంటి అనేక పథకాలు కనుమరుగవుతాయని అన్నారు. అందుకే జగన్ ముఖ్యమంత్రిగా ఉండాలని ప్రజలందరూ కోరుకుంటోన్నారని పేర్కొన్నారు.

ఎన్నికల వరకూ ఏళ్లు హాలో ఏపీ అంటారు. ఎన్నికల తర్వాత ఛలో హైదరాబాద్ అంటారని పవన్ కల్యాణ్, చంద్రబాబును ఉద్దేశించి విమర్శించారు అంబటి రాంబాబు చెప్పారు. వారిద్దరిదీ గెస్ట్ హౌస్ జీవితమంటూ సెటైర్లు వేశారు. పవన్ కల్యాణ్ హలో ఏపీ...అమ్మేశా జేఎస్పీ అనే నినాదాన్ని అందుకోవాలని, జనసేనను చంద్రబాబుకు అమ్మేశాననే నిజాన్ని ప్రజలకు వివరించాలని అన్నారు.

నారా లోకేష్ చేపట్టిన యువగళంపైనా విమర్శలు చేశారు అంబటి రాంబాబు. యువగళంలో గళం లేదని, పవన్ కల్యాణ్‌ది గరళంతో కూడుకున్న గళమని చెప్పారు. ఇద్దరూ ఎప్పుడూ ఏషం కక్కుతూనే ఉంటారని, టీడీపీ చేపట్టిన బస్సు యాత్రకు సొంత పార్టీ కార్యకర్తలు సైతం రావట్లేదని అన్నారు. ఆ మాత్రం దానికే కన్నా లక్ష్మీనారాయణ సవాళ్లు విసురుతున్నారని చురకలు అంటించారు.

శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.

కార్డోరియం ప్లస్

కావల్సిన వారు సంప్రదించండి:
9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశములు యందలి నాడులను దృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.

జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179
Compli

'అమరావతి'పై హైకోర్టులో మరో పిటిషన్

రాజధాని అమరావతిలో భూములు ఇచ్చిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య మరో రగడ నెలకొంది. రాజధానిలో నిబంధనలకు విరుద్ధంగా బయటి వ్యక్తులకు ఆర్ 5 జోన్ పేరిట ఇళ్ల స్థలాలు ఇవ్వడాన్ని నిరసిస్తూ రాజధాని రైతులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆర్ 5 జోన్ ఏర్పాటు రాజధాని బయట ప్రాంతాలకు చెందిన వ్యక్తులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి కలెక్టర్‌కు భూ బదలాయింపు చేయడాన్ని తమ తాజా పిటిషన్‌లో రైతులు సవాల్ చేశారు.

రాయపూడి దళిత బహుజన సంక్షేమ జేఏసీ, రాజధానిలోని వివిధ గ్రామాల ప్రజలు - ఫార్మర్స్ వెల్ఫేర్ అసోసియేషన్లుగా ఏర్పడి ఈ వ్యాజ్యం దాఖలు చేశారు. తమ పిటిషన్‌లో సీఎం వైఎస్ జగన్ పురపాలక శాఖ, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మిని వ్యక్తిగత హోదాలో ప్రతివాదులుగా చేర్చారు.

రాజధాని అమరావతి నిర్మాణం కోసం సమీకరించిన భూముల్లో ఆర్-5 జోన్ ఏర్పాటు నిమిత్తం ప్రభుత్వం తీసుకొచ్చిన సీఆర్డీఏ సవరణ చట్టం హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పుతో పాటు సీఆర్డీఏ చట్టం ల్యాండ్ పూలింగ్ నిబంధలకు విరుద్ధంగా ఉందని పిటిషనర్లు పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన యాక్ట్ 13/2022ని రద్దు చేయాలని హైకోర్టును అభ్యర్థించారు. అమరావతి నిర్మాణం కోసం సమీకరించిన భూముల్లో నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకం కింద ఇళ్ల స్థలాలు ఇవ్వడం సీఆర్డీఏ చట్టానికి విరుద్ధమని అభ్యంతరం వ్యక్తం చేశారు.

భూసమీకరణ కింద రైతుల నుంచి భూములు పూర్తిస్థాయిలో రాజధాని ప్రాంత ప్రాధికార సంస్థ (సీఆర్డీఏ)కు బదలాయింపు జరగలేదని పిటిషనర్లు పేర్కొన్నారు. రాజధాని నిర్మాణం కోసం ఇచ్చిన భూముల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వడం చట్ట విరుద్ధమన్నారు. జగనన్న ఇళ్ల పేరుతో ఆర్-5జోన్ లో 21 లేఅవుట్లకు సీఆర్డీఏ అమోదం తెలపడం ఏపీ ల్యాండ్ డెవలపమెంట్ బిల్డింగ్ రూల్స్ 2017కి విరుద్ధమని పిటిషనర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ అంశాలను పరిగణలోకి తీసుకొని ఆర్-5జోన్ లో 21 లేఅవుట్లలో జరుగుతున్న పనులను నిలువరిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని విన్నవించారు.

మరోవైపు అమరావతిలో ఆర్-5 జోన్‌లో పేదలకు ఇళ్లస్థలాల పేరుతో జగన్ ప్రభుత్వం అరాచకానికి తెర తీసిందని ఆంధ్రప్రదేశ్ పరిరక్షణ సమితి అధ్యక్షుడు కొలికపూడి శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధికి రైతులు ఇచ్చిన 33 వేల ఎకరాల్లో పారిశ్రామిక అవసరాల కోసం కేటాయించిన స్థలాన్ని పేదలకు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధపడటం సరైన నిర్ణయం కాదన్నారు. పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వడాన్ని తాము వ్యతిరేకించడం లేదని తెలిపారు. దానికంటే ముందుగా అమరావతిని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.

అమరావతి నిర్మాణం చేపట్టకుండా రాజధాని బయట పేదలకు ఇళ్ల నిర్మాణం చేపడితే ముఖ్యమంత్రి జగన్ ఎంపీ నందిగం సురేష్, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి విజయవాడ గుంటూరులోని అధికార పార్టీ ప్రజాప్రతినిధుల ఇళ్ల ముందు సత్యాగ్రహ దీక్ష చేపడతామని హెచ్చరించారు. ఆర్5 జోన్ పేరుతో ప్రభుత్వ విధానానికి నిరసనగా 200 రోజుల అమరావతి ఉద్యమ కార్యాచరణను ఆయన ప్రకటించారు.

ప్రతి ఇంట సంక్షేమం -ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

గాజువాక, (విశాఖ సమాచారమ్): అభివృద్ధి సంక్షేమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగుతుందనీ గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. గురువారం జీవీఎంసీ 74 వార్డు దయాల్ నగర్ పోలీసు క్వార్టర్స్ ఎదురుగా గౌరీ సేవా సంఘం దగ్గర 74వ వార్డు కార్పొరేటర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాలొగొన్ని ఇంటి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించడమే కాకుండా వారి నుండి సమస్యలు అడిగి తెలుసుకొని అక్కడే వున్న సచివాలయం సిబ్బందికి తెలియచేసి వాటిని తక్షణమే పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆదేశాలు ఇచ్చారు. గౌరీ సేవా సంఘం వద్ద మహిళలు గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డికి. 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశి రెడ్డికి. గాజువాక ఇంచార్జి తిప్పల దేవన్ రెడ్డికి. హారతి ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం తిప్పలనాగిరెడ్డి. మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇంటి ఇంటికి వైద్యం అందేలా కృషిచేస్తున్నారని, అన్నారు. విద్యా వైద్యం రెండుకళ్లుగా భావించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో కార్పొరేట్ స్కూలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో తీర్చిదిద్దారని, అదేవిధంగా ఆరోగ్య కేంద్రాలు నిర్మించారని అన్నారు. గాజువాక నియోజకవర్గం వైఎస్ఆర్సీపి ఇన్చార్జి తిప్పల దేవన్ రెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరిని వారసులతో పేరు పెట్టి పిలిచి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. దేవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గాజువాకను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యే నాగిరెడ్డి నమక్కంలో వైఎస్సార్సీపి శ్రేణులు కృషి చేస్తున్నారని అన్నారు. వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికప్పుడు వార్డులో ప్రతి గ్రామంలో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకుని ఎమ్మెల్యే నాగిరెడ్డి సహకారంతో వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నానని అన్నారు. ఇప్పటికే సుమారు రెండు కోట్ల రూపాయల నిధులతో ఆయా అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ వై నాయుడు. అనపర్తి త్రినాథ్. ఎస్ రాజారావు. పవన్ కుమార్. సీకు రమణ. సీతారాం. ఆళ్ల రామకృష్ణ. డి శ్రీనివాసరావు. ఏ రాము. గొరును రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అగనంపూడిలో జగన్నాథడికి ప్రత్యేక పూజలు

గాజువాక, (విశాఖ సమాచారమ్): గాజువాక నియోజకవర్గం అగనంపూడి లో వున్న జగన్నాథ స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ కారుక్రమానికి కామిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి 87వ వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాధం (జగన్) గాజువాక నియోజక ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం కామిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నసమ్మారాధన కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ఇల్లపు ప్రసాద్, సమరా, నాయుడు, ఆలయాకమిటీ సభ్యులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆర్ ఆర్ ఆర్ సెంటర్‌ను సందర్శించిన జివిఎంసి కమిషనర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అభివృద్ధి, పర్యావరణ నియంత్రణ కొరకు రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ సెంటర్‌లు ఎంతో ఉపయోగ పడతాయని జివిఎంసి కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. గురువారం ఆయన నగరంలోని ఎండాడ, తగరపువలస, గాజువాక, పెందుర్తి తదితర ప్రాంతాలలోని పలు త్రిబుల్ ఆర్ సెంటర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ సెంటర్‌ల ద్వారా ఎంతో ఉపయోగముందని, తక్కువ వినియోగం, పునర్వినియోగం, శుద్ధి చేసి వినియోగం (త్రిబుల్ ఆర్) పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అభివృద్ధి, పర్యావరణ నియంత్రణ కోసం ఎంతో ఈ సెంటర్ ఉపయోగపడాలని, వ్యర్థాల నిర్వాహణకు స్థిరమైన అభివృద్ధికి బాటలు వేస్తాయని కమిషనర్ పేర్కొన్నారు.

పదార్థాల్లో అనేక రకాల గాజు, కాగితం, మెటల్, ప్లాస్టిక్, ట్యిర్లు, దుస్తులు, పుస్తకాలు, బ్యాటరీలు, ఎలక్ట్రానిక్ వ్యర్థాల్ని ఈ త్రిబుల్ ఆర్ సెంటర్ ద్వారా సేకరించి తద్వారా రీసైకిల్ పిల్లలకు పనికొచ్చే ఆట వస్తువులతో పాటు వినియోగించు కోగలిగే అనేక వస్తువులు తయారు చేయొచ్చు అన్నారు. తడుపరి తగరపువలస, సబ్బివానిపాలెం లోని బుక్ కేఫను సందర్శించి పాఠలకు మంచి విజ్ఞానాన్ని అందించే పుస్తకాలు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సెంటర్లో ఏర్పాటు చేయుటకు తగిన సూచనలు, సలహాలు కూడా అధికారులకు కమిషనర్ గారు ఇవ్వడం జరిగినది.

ఈ పర్యటనలో జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి నరేష్ కుమార్, పర్యావేక్షక ఇంజనీర్లు శ్యాంసన్ రాజు, సత్య నారాయణ రాజు, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, ఏఎంఓహెచ్ కిషోర్, డి.ఈ, ఏ.ఈ.లు, ఎస్.ఎస్. లు తదితరులు పాల్గొన్నారు.

అప్పుడే ప్రతిపక్షాల్లో చీలికలా ?

ప్రతిపక్షాల ఐక్యత నేతిబీరకాయలో నెయ్యిలాంటిదే అన్న సామెతలాగ తయారైంది ప్రతిపక్షాల ఐక్యతా రాగం. నరేంద్రమోడీ ప్రతిపాదిస్తున్న ఉమ్మడి పౌరస్మృతి (కామన్ సివిల్ కోడ్) విషయంలోనే ప్రతిపక్షాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

మోడీ ప్రతిపాదనను కాంగ్రెస్ పూర్తిగా వ్యతిరేకిస్తుంటే, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సూత్రప్రాయంగా మద్దతు తెలుపుతున్నారు. దేశమంతా ఒకే విధమైన సివిల్ కోడ్ ఉండాలని బీజేపీ ఎప్పటినుండో చెబుతోంది. అయితే అందుకు అవసరమైన ప్రతిపాదనలు మాత్రం ఏమీచేయలేదు.

ఇపుడు ఎన్నికలు దగ్గరకు వస్తున్నాయి కదా అందుకనే తేనెతుట్టె లాంటి కామన్ సివిల్ కోడ్ అనే అంశాన్ని ఎత్తుకుంది. కావాలనే మోడీ కామన్ సివిల్ కోడ్‌ను పదేపదే ప్రస్తావిస్తున్నారు. దీనివల్ల దేశంలోని జనాల్లో కూడా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవ్వటం ఖాయం.

పనిలోపనిగా రాజకీయ పార్టీలు కూడా తమ రాష్ట్రాల్లోని మెజారిటీ జనాల అభిప్రాయాలకు అనుగుణంగానే విడిపోవటం తథ్యం. ఈ విషయమై అధ్యయనం చేసిన తర్వాతే మోడీ కామన్ సివిల్ కోడ్ అంశాన్ని ఎన్నికల్లో ప్రస్తావించారు.

మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఇదే అంశంపై చాలాసేపు మాట్లాడారు. దేశంలోని జనాలకు రెండు రకాల సివిల్ కోడ్లు ఉండాలా అని మోడీ గట్టిగా ప్రశ్నించారు. మామూలుగా జనాలెవరు ఇలాంటి విధానాలను అంగీకరించరు. ఇప్పటికే ముస్లింలకు ఉన్న కొన్ని ప్రత్యేకమైన చట్టాలపై మిగిలిన జనాలు మండిపోతున్నారు.

వివాహాలు, విడాకులు, రిజర్వేషన్లు లాంటి అనేక అంశాలపై మెజారిటి హిందువులు ఎప్పటినుండో ముస్లింలపై గుర్రుగా ఉన్నారు. వివాహాలు, విడాకులపై హిందువులకు లేని వెసులుబాటు ముస్లింలకు మాత్రం ఎందుకని నిలదీస్తున్నారు. అందరికీ ఒకటే విధమైన నిబంధనలు ఉండాలనే డిమాండ్లు కూడా పెరిగిపోతున్నాయి.

స్కూళ్ళల్లో యూనిఫారంలు పెడితే హిందువులు డ్రస్ కోడ్ పాటించాలి కానీ మతపరమైన దుస్తుల పేరుతో ముస్లింలు యూనిఫారంలను ధరించకపోయినా అడగటంలేదు. అదేమంటే తమ మతాచారాల ప్రకారమే తాము నడుచు కుంటామంటున్నారనే గొల పెరిగిపోతోంది. కర్నాటకలో మొదలైన హిజాబ్ వివాదం ఇలాంటిదే.

ఇలాంటి అనేకమైన చట్టాలను రద్దుచేసి కామన్ సివిల్ కోడ్‌ను తీసుకురావాలని మోడీ ప్రతిపాదించారు. మోడీ ప్రతిపాదన ఫక్తు రాజకీయ లబ్ధికోసమే అని అర్థమైపోతోంది. మరిదీన్ని ప్రతిపక్షాలు ఏ విధంగా తిప్పికొడతాయో చూడాలి.

శేజల్ ఫిర్యాదుపై విచారణ జరపండి : డిజిపి

హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య బాధితురాలు శేజల్ మరోసారి ఆత్మహత్యాయత్నం చేశారు. మాదాపూర్‌లో శేజల్ నిద్రమాత్రలు మింగి అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆమెను ఆసుపత్రికి తరలించారు. ఆమె బ్యాగ్‌లో నిద్రమాత్రలు, సూసైడ్ లెటర్‌ను గుర్తించారు. ఇందులో పలు విషయాలను శేజల్ ప్రస్తావించారు.

ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై గతంలో లైంగిక ఆరోపణలు చేసిన శేజల్ తనకు న్యాయం జరగడం లేదంటూ సూసైడ్ లెటర్‌లో ఆవేదన వ్యక్తం చేశారు. అరు నెలలుగా ఎమ్మెల్యేపై న్యాయ పోరాటం చేస్తున్నానని, ప్రభుత్వ పెద్దలు న్యాయం చేస్తామని చెప్పి మాట తప్పారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తనకు న్యాయం చేస్తుందన్న నమ్మకం లేదని అన్నారు. ప్రభుత్వం ఎమ్మెల్యేకు పత్రాసు పలుకుతోందని, ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నానని ఆమె వాపోయారు.

మధ్యాహ్నం 1.30 గంటలకు శేజల్‌ను పెద్దమ్మ టెంపుల్ దగ్గర వదిలి వెళ్లగా టెంపుల్ నుంచి కనిపించకుండా పోయారు. ఆ తరువాత మాదాపూర్‌లో నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం చేసినట్టు తెలుస్తోంది. కాగా, కొన్ని రోజుల క్రితం కూడా శేజల్ ఢిల్లీలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే చిన్నయ్యపై ఆమె జాతీయ మహిళా కమిషన్, సీబీఐకి ఫిర్యాదు చేసింది. ఎమ్మెల్యేపై ఫిర్యాదు చేసినా తెలంగాణ పోలీసులు పట్టించుకోవడం లేదని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో, జాతీయ మహిళా కమిషన్ స్పందిస్తూ తెలంగాణ డీజీపీకి లేఖ రాసింది. ఈ క్రమంలో శేజల్ ఫిర్యాదుపై విచారణ జరపాలని డీజీపీ ఆదేశించారు.

ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన కింజరాపు

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): బక్రీద్ పండగ సందర్భంగా గురువారం ఉదయం 8 గంటల 30 నిమిషాలకు శ్రీకాకుళం జామియా మసీదు (పెద్ద మసీదు) లో ఏర్పాటు చేసిన బక్రీద్ పండుగ నమాజులో శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రధానమంత్రి 15 సూత్రాల జిల్లా కమిటీ పూర్వపు సభ్యుడు బహదూర్ భాషా, నగర మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ నిజాముద్దీన్, మసీద్ కార్యదర్శి ఎం.డి అక్బర్ బాషాలు జామియా మసీదు చరిత్రను తెలుపుతూ, నమాజులో పాల్గొన్న ముస్లిం మత పెద్దలు, యువకులు, చిన్నారులను కలిసి తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎం.పి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ త్యాగాలకు ప్రతీకగా చెప్పే బక్రీద్ పండగను ముస్లింలు అత్యంత భక్తి, శ్రద్ధలతో జరుపుకుంటారు అని బక్రీద్ పండుగనే ఈద్-ఉల్-అదా గా పిలుస్తారని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ అహ్మద్ తాజ్, ఎండి ఇలియాస్, ఎండి రఫీ, అబ్దుల్ రషీద్, భాషా ఖాన్, బాబు ఖాన్, ఆలీ, హుస్సేన్, సలీం తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫసర్ డా. మహలనోబిస్ వారి జన్మదినోత్సవమును పురస్కరించుకొని జిల్లా అర్థ గణాంక శాఖాధికారి వారి కార్యాలయంలో జిల్లా అర్థ గణాంక శాఖాధికారి వారి అధ్యక్షతన గణాంక దినోత్సవాన్ని ఘనముగా నిర్వహించారు.

సుస్థిర అభివృద్ధి గణాంకాలతో సాధ్యం

ఈ సంవత్సరము గణాంక దినోత్సవ ప్రధాన ఉద్దేశ్యం "సుస్థిర అభివృద్ధి సాధించటానికి జాతీయ సూచికలతో రాష్ట్ర సూచికలను అనుసంధానము చేయటము"అని అన్నారు అర్థగణాంక శాఖాధికారి.

ఈ సందర్భముగా జిల్లా అర్థగణాంక శాఖాధికారి వారు మాట్లాడుతూ గణాంకాలు మన నిత్యజీవితములో ఒక భాగమని, మన భారతదేశ భవిష్యత్ గమ్యానికి సరియైన సూచికలని అందువలన సరియైన గణాంకాలను శాస్త్రీయతతో రూపొందించాలని, మన రాష్ట్ర మరియు దేశ భవిష్యత్ నిర్దేశకులుగా వుండాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు మరియు ఇతర గణాంకాధికారులు పాల్గొన్నారు.

మమత పై కాంగ్రెస్ ఎంపీ విమర్శలు

పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ ఎంపీ అధిర్ రంజన్ చౌదరి ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై విమర్శలు గుప్పించారు. హెలికాప్టర్ ప్రమాదంలో జరిగిన గాయాలను అడ్డం పెట్టుకొని ప్రజల నుండి సానుభూతి పొందే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో జూలై 8న జరగనున్న పంచాయతీ ఎన్నికల ప్రచారం నిమిత్తం ఉత్తరాది జిల్లాల్లో రెండు రోజుల పాటు మమత పర్యటించారు. ప్రచారం ముగించుకొని కోల్ కతాకు తిరిగి వస్తున్న సమయంలో హెలికాప్టర్‌కు ప్రతికూల వాతావరణం కారణంగా సెవోక్ ఎయిర్‌బేస్‌లో అత్యవసరంగా దింపారు. ఆ సమయంలో మమతా బెనర్జీ విమానం దిగుతుండగా నడుము, కాళ్లకు గాయలయ్యాయి. ఆమె తన నివాసంలో చికిత్స పొందుతున్నారు. ఈ అంశంపై అధిర్ రంజన్ నిప్పులు చెరిగారు.

ముఖ్యమంత్రి తనకు తగిలిన గాయాలను అడ్డం పెట్టుకొని ప్రజల నుండి సానుభూతి పొందే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. మమతకు ప్రమాదం జరగడం ఇదేం మొదటిసారి కాదని, గతంలో జరిగిన ఎన్నికల ప్రచారానికి ముందు కూడా ఆమె గాయపడ్డారని గుర్తు చేశారు. ఎన్నికలు పూర్తి కాగానే ఆమె మళ్లీ మామూలు అవుతారని, చక్కగా నడుస్తారని విమర్శించారు.

రోజూ నీళ్లలో నానబెట్టిన 4 ఎండు ఖర్జూరాలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు

శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరిచే వివిధ ఆహార ఉత్పత్తులు ఉన్నాయి. వాటిలో ఎండు ఖర్జూరం ఒకటి. ఎండు ఖర్జూరం అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ఎండు ఖర్జూరంలో పోషకాలు పుష్కలంగా ఉన్నాయని మరియు వివిధ ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం లభిస్తుందని మీకు తెలుసా? ఈ హార్డ్ డ్రై డేట్ ఫ్రూట్‌ని రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి.

ముఖ్యంగా ఎండు ఖర్జూరాలను రాత్రి పడుకునే ముందు నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం తింటే శరీరం దృఢంగా ఉంటుంది. కాబట్టి ఎండు ఖర్జూరాలను నీటిలో నానబెట్టి తింటే ఎలాంటి లాభాలు కలుగుతాయో తెలుసుకుందాం.

1. మలబద్ధకం నుండి ఉపశమనం : ఇతర ఆహార పదార్థాల కంటే ఎండు ఖర్జూరంలో ఎక్కువ ఫైబర్ ఉంటుంది. జీర్ణవ్యవస్థ యొక్క ఆరోగ్యకరమైన పనితీరుకు ఈ ఫైబర్ అవసరం. మీరు తరచుగా మలబద్ధకం సమస్యలతో బాధపడుతుంటే, ఎండు ఖర్జూరాలను రాత్రి పడుకునే ముందు నీటిలో నానబెట్టి, మరుసటి రోజు ఉదయం నిద్రలేచిన తర్వాత ఖాళీ కడుపుతో తినడం వల్ల మలబద్ధకం నుండి త్వరగా ఉపశమనం పొందవచ్చు. ఇది కడుపు ఉబ్బరం వంటి సమస్యలను కూడా నివారిస్తుంది.

2. మెమరీ మెరుగుదల: ఎండు ఖర్జూరాలను ప్రతి రాత్రి నానబెట్టి, మరుసటి రోజు ఉదయం తినడం వల్ల జ్ఞాపకశక్తి మరియు మేధస్సు మెరుగుపడుతుంది. ఇది ఆల్జీమర్స్ వంటి వయస్సు-సంబంధిత డిమెన్షియా ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.

3. రక్తంలో చక్కెర స్థాయి నియంత్రణ : మీకు మధుమేహం ఉందా? మీ రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుకోవాలనుకుంటున్నారా? అందుకోసం ఎండు ఖర్జూరాలను నీటిలో నానబెట్టి రోజూ తినాలి. ఎందుకంటే ఎండు ఖర్జూరంలో ఉండే వివిధ యాంటీ ఆక్సిడెంట్లు వివిధ ప్రయోజనాలను అందిస్తాయి. అలాగే మధుమేహ వ్యాధిగ్రస్తులు రోజుకు ఒక ఎండు ఖర్జూరం మాత్రమే తీసుకోవాలి. ఇది కూడా ఒకసారి డాక్టర్ తో చర్చించాలి.

4. ఎముకలలో బలం : ఈరోజుల్లో మనుషుల్లో ఎముకలకు సంబంధించిన సమస్యలు పెరిగిపోతున్నాయి. కాల్షియం ఎముకల ఆరోగ్యానికి అవసరమైన పోషకం. ఈ కాల్షియం ఎండు ఖర్జూరాల్లో పుష్కలంగా ఉంటుంది. మరియు దీనిని నానబెట్టి తిన్నప్పుడు, కాల్షియం శరీరానికి సులభంగా లభిస్తుంది. కాబట్టి ఎముక సంబంధిత సమస్యలను నివారించడానికి, ప్రతిరోజూ 3 నానబెట్టిన ఎండు ఖర్జూరాలను తినండి.

5. రక్తహీనత నయం : రక్తహీనత సమస్యతో బాధపడేవారు రోజూ డ్రై డేట్ ఫ్రూట్ తీసుకోవాలి. ఎందుకంటే ఎండు ఖర్జూరంలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి రక్తహీనతతో బాధపడేవారు త్వరగా కోలుకోవడానికి ఎండు ఖర్జూరం పండ్లను నీటిలో కలుపుకోవాలి. ముఖ్యంగా ఐరన్ లోపం మరియు రక్తహీనతకు గురయ్యే అవకాశం ఉన్నందున గర్భిణీ స్త్రీలకు ఎండు ఖర్జూరాలు చాలా మేలు చేస్తాయి.

6. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది : ప్రస్తుతం చాలా మంది గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. కానీ ఎండు ఖర్జూరాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో చాలా సహాయపడతాయి. ఎండు ఖర్జూరంలో కొవ్వు తక్కువగా ఉంటుంది, సోడియం తక్కువగా ఉంటుంది, పొటాషియం మరియు కొలెస్ట్రాల్ రహితంగా ఉంటుంది. ఇవన్నీ రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి, రక్తపోటును నియంత్రించడానికి మరియు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి.

7. శరీర బలం పెరగడం : ఎండు ఖర్జూరంలో గ్లూకోజ్ మరియు ఫ్రక్టోజ్ వంటి సహజ చక్కెరలు పుష్కలంగా ఉంటాయి. ఈ చక్కెరలు శరీరానికి త్వరగా శక్తిని అందిస్తాయి. కాబట్టి రోజంతా ఎనర్జిటిక్ గా ఉండాలంటే ఉదయాన్నే నీళ్లలో నానబెట్టిన ఎండు ఖర్జూరాలను తినండి.

వంటగది కోసం ఈ వాస్తు చిట్కాలను అనుసరించండి

పరిశుభ్రత ఎక్కువగా ఉండే ఆ ఇంట్లో లక్ష్మి ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని చెబుతారు. శుభ్రమైన ఇంటి వాతావరణం కూడా సానుకూలంగా ఉంటుంది. ఇంటిలోని ప్రతి మూల ప్రత్యేకంగా ఉన్నప్పటికీ, వంటగదిలో లక్ష్మి దేవితో పాటు అన్నపూర్ణ మాత కూడా నివసిస్తుంది.

మిగిలిన గదుల్లాగే మనం కూడా వంటగదిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. చిన్న చిన్న విషయాలను మార్చుకోవడం ద్వారా మన ఇంటి ఆనందాన్ని కాపాడుకోవచ్చు. మీ ఇంట్లో ధనం మరియు ధాన్యాల కొరత ఉండకూడదని మీరు కూడా కోరుకుంటే, ఖచ్చితంగా క్రింద ఇవ్వబడిన ఈ సాధారణ చర్యలను అనుసరించండి.

సరైన దిశలో జాగ్రత్త వహించండి : మీ వంటగది సరైన దిశలో లేకుంటే, మిమ్మల్ని ఎల్లప్పుడూ వ్యాధులు చుట్టుముడతాయి. ఇది మీ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. కాబట్టి వంటగది ఎల్లప్పుడూ సరైన దిశలో నిర్మించబడటం ముఖ్యం. మీరు మీ వంటగదిని సౌత్ ఈస్ట్ జోన్‌లో చేసుకోవాలి.

విండో ఈ దిశలో ఉండాలి : వంటగదిలో తూర్పు దిశలో కిటికీ ఉంటే, అది చాలా పవిత్రమైనదిగా పరిగణించబడుతుంది. ఈ దిశ నుండి వంటగదిలోకి సానుకూల శక్తి ప్రవేశిస్తుంది. ఉదయాన్నే వంటగదిలో సూర్యకాంతి పడటం చాలా మంచిదని చెబుతారు.

ఇలా వంట చేయండి : వంటగదిలో తప్పుడు దిశలో ఆహారాన్ని వండడం కూడా హానికరం అని నిరూపించవచ్చు. అటువంటి పరిస్థితిలో, వంట చేసేటప్పుడు, మీ స్థానం ఎల్లప్పుడూ తూర్పు వైపు ఉండాలి.

ఇక్కడ ఫ్రిజ్, మైక్రోవేవ్ మరియు మిక్సర్ ఉంచండి : వంటగదిలో ఫ్రిజ్, మైక్రోవేవ్, మిక్సర్ గ్రైండర్ మొదలైన అనేక ఎలక్ట్రానిక్ వంటగది ఉపకరణాలు ఉన్నాయి. వాస్తు శాస్త్రం ప్రకారం, ఈ వస్తువులను ఉంచడానికి సరైన దిశ కూడా ఉంది. మీరు సౌత్ ఈస్ట్ జోన్‌లో మిక్సర్‌ను ఉంచవచ్చు. మరియు ఫ్రిజ్‌ను నార్త్ వెస్ట్ జోన్‌లో ఉంచవచ్చు. మీకు కావాలంటే, మీరు నార్త్ వెస్ట్ జోన్‌లో వంటగది వెలుపల ఫ్రిజ్‌ను ఉంచవచ్చు. ఇది మీకు అదృష్టాన్ని కలిగిస్తుంది.

ఇది పాత్రలకు సరైన స్థలం : పాత్రలను ఉంచడానికి, ముఖ్యంగా పెద్ద పాత్రలను ఉంచడానికి ఎల్లప్పుడూ వెస్ట్ లేదా సౌత్ వెస్ట్ జోన్‌ను ఎంచుకోండి, ఇది సరైన దిశ.

పొరపాటున కూడా వంటగదిలో ఈ రంగు వేయవద్దు : అవును, వంటగదిని పెయింటింగ్ చేసేటప్పుడు, మీరు రంగులను కూడా చాలా జాగ్రత్తగా ఎంచుకోవాలి. ఎరుపు వంటి చాలా ముదురు రంగులను పొందడం మానుకోండి. ఇది కాకుండా, మీరు నలుపు మరియు గోధుమ రంగు పెయింట్ చేయకుండా ఉండవలసి ఉంటుంది. నిమ్మకాయ పసుపు, పాస్టెల్ గ్రీన్ మొదలైన రంగులను ఎంచుకుంటే ఆహ్లాదకరమైన ఫలితం కూడా లభిస్తుంది.

టాయిలెట్ పైన ఎప్పుడూ వంటగదిని నిర్మించవద్దు : మన దేశంలో ధాన్యాన్ని కూడా దేవుడిగా భావిస్తారు. దీన్ని ఎలా మెచ్చుకోవాలో తెలిసిన వారు, దేవుడు కూడా వారి పట్ల సంతోషిస్తాడు. అటువంటి పరిస్థితిలో, ఇంటి వంటగది ఆలయం కంటే తక్కువ కాదు, కాబట్టి పొరపాటున కూడా టాయిలెట్ పైన లేదా క్రింద వంటగది చేయవద్దు.

మీ ముందు కత్తి మరియు చెంచా ఉంచవద్దు : వండేటప్పుడు కత్తులు, స్పూన్లు కావాలి కానీ వాటిని ఎప్పుడూ మనముందు ఉంచుకోవాలని కాదు. మీరు ఇలాంటి వాటిని లోపల ఉంచాలి.

విరిగిన వస్తువులను వెంటనే తొలగించండి : మీ వంటగదిలో పాత పగిలిన పెట్టెలు, ఏదైనా విరిగిన పాత్రలు మొదలైన అనేక పనికిరాని వస్తువులు పేరుకుపోయినట్లయితే, మీరు వెంటనే మీ వంటగది నుండి అలాంటి వాటిని విసిరేయాలి. అలాంటివి ఇంట్లో ప్రతికూలతను తెస్తాయని నమ్ముతారు.

రక్తపోటుకి వయస్సుతో పనేంటి?



రక్తపోటు ఈ మధ్యకాలంలో చాలా మందిని వేధిస్తున్న సమస్య. చిన్న వయస్సు వారిలోనూ ఈ సమస్య కనిపిస్తోంది. రక్తపోటు గుండెపోటుకు దారి తీసి ప్రాణాలను పైతం హరిస్తోంది. అధిక రక్తపోటును హైపర్ టెన్షన్ అని కూడా అంటారు. కొన్ని కారణాల వల్ల గుండెపై పడే ఒత్తిడితో గుండెకు రక్తాన్ని సరఫరా కష్టంగా మారుతుంది. ఇది రక్తనాళాలకు హాని కలిగించవచ్చు. గుండెకు రక్త ప్రసరణ, ఆక్సిజన్ సరఫరా తగ్గిపోతుంది. ఇది గుండె జబ్బులకు, గుండె పోటుకు దారి తీస్తుంది.

చాలా మంది రక్తపోటు గురించి తక్కువ అంచనా వేస్తుంటారు. మరికొందరు ఎక్కువగా ఆలోచించి బీపీ పెంచేసుకుంటారు. రక్తపోటుకు సంబంధించి చాలా మంది చాలా రకాలుగా చెబుతుంటారు. అందులో కొన్ని నిజాలు, కొన్ని తప్పులు ఉండొచ్చు. రక్తపోటు గురించి అపోహలు ఏంటి, నిజాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

1. 140/90 mm Hg కంటే ఎక్కువ ఉంటేనే అధిక రక్తపోటు : ఒకప్పుడు 140/90 mm Hg కంటే రక్తపోటు ఎక్కువగా ఉంటే అధిక రక్తపోటుగా భావించే వారు. అయితే 130/80 mm Hg ఉన్నప్పటికీ వారిలో హృదయ సంబంధ వ్యాధుల చరిత్ర ఉన్నా, కుటుంబంలో ఎవరికైనా గతంలో గుండె జబ్బులు వచ్చిన సందర్భాలు ఉన్నా వైద్యులు దానిని అధిక రక్తపోటుగా భావించి వైద్యులు రాసిస్తుంటారు.

2. అధిక రక్తపోటు సంకేతాలు స్పష్టంగా కనిపిస్తాయి : రక్తపోటులో రెండు రకాలు ఉంటాయి. ప్రాథమికం, ద్వితీయం. ప్రాథమిక రక్తపోటులో ఎలాంటి లక్షణాలూ కనిపించవు. శరీరంలోపలి ధమనుల్లో సమస్య ఉన్నా అది బయటకు కనిపించదు. ద్వితీయ రక్తపోటు ఉన్న వారిలో మాత్రమే లక్షణాలు కనిపిస్తాయి. అందుకే లక్షణాలు బయటకు కనిపించనంత మాత్రాన రక్తపోటు లేదనుకోవడం పొరపాటే.

3. ఉప్పు తినకపోతే చాలు రక్తపోటు రాదు : అధిక రక్తపోటుకు ఉప్పు ప్రధాన కారణం అని చాలా మందికి తెలిసిందే. కూరల్లో, చిరు తిండ్లలో ఉప్పు వేసుకోనంత మాత్రాన ప్రమాదం తొలగిపోదు. ఇతర ఆహారాల నుంచి సోడియం లాంటివి శరీరంలోకి వస్తూనే ఉంటాయి. రొట్టెలు, రోల్స్, పౌల్ట్రీ, మాంసం, చీజ్‌బర్గర్‌లు, శాండ్‌విచ్‌లు, సాల్టెడ్ పుడ్స్, ప్యాకేజ్డ్ పుడ్స్, చిప్స్ వంటి వాటిలో సోడియం ఎక్కువగా ఉంటుంది.

4. కాఫీ తాగడం వల్ల రక్తపోటు పెరుగుతుంది : కాఫీ, టీలలో కెఫిన్ ఉంటుంది. అదో ఉద్దీపన పదార్థం. దాని వల్ల రక్తపోటు పెరుగుతుందని చాలా మంది అనుకుంటారు. అయితే కాఫీ తాగడం వల్ల పెద్దగా ప్రమాదం లేదని అధ్యయనాలు చెబుతున్నాయి. కానీ సోడా, కూల్ డ్రింక్స్, ఎనర్జీ డ్రింక్స్, మద్యం సేవించడం వల్ల రక్తపోటు పెరిగే అవకాశాలు ఉంటాయి. కాబట్టి వాటిని నియంత్రించుకోవడం ముఖ్యం.

5. అధిక రక్తపోటు స్త్రీలలో కంటే పురుషుల్లోనే ఎక్కువ : ఇది వయస్సు మీద ఆధారపడి ఉంటుంది. 50 ఏళ్లు దాటిన స్త్రీ, పురుషుల్లో.. రక్తపోటు వచ్చే అవకాశాలు పురుషులకే ఎక్కువ. అయితే మెనోపాజ్(రుతువిరతి) తర్వాత స్త్రీలలో కూడా రక్తపోటు ఎక్కువగా కనిపిస్తుంది. పురుషుల కంటే కూడా మహిళలు రక్తపోటును ఎదుర్కొనే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. గర్భనిరోధక మాత్రలు, గర్భధారణ సమయంలో స్త్రీలలో అధిక రక్తపోటు రావొచ్చు.

6. యువకుల్లో రక్తపోటు రాదు : సాధారణంగా రక్తపోటు సమస్య వృద్ధులను ఎక్కువగా వేధిస్తుంది. అలా అని యువకుల్లో రాదు అని చెప్పడానికి వీల్లేదు. ఈ మధ్యకాలంలో చాలా మంది యువకులు కూడా బీపీతో బాధపడుతున్నారు. ధమనుల్లో ఏర్పడే సమస్యల వల్ల ఎవరికైనా హైబీపీ, లోబీపీ రావొచ్చు. యువకుల్లో హైబీపీ ఉండే అవకాశాలు ఎక్కువ. అధిక బరువు, ఊబకాయం, కదలకుండా ఉండే జీవనశైలి వల్ల రక్తపోటు సమస్య యువకులు కూడా ఎదుర్కొంటున్నారు.

7. కుటుంబంలో ఎవరికైనా ఉంటే ఏం చేసినా రక్తపోటు వస్తుంది : కుటుంబంలో ఎవరికైనా రక్తపోటు ఉంటే ఇతరులకు వచ్చే అవకాశాలు ఎక్కువ. అయితే సమతుల్యమైన ఆహారం, సరైన బరువు నిర్వహణ, జీవనశైలి మార్పులతో రక్తపోటు ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించుకోవచ్చు.

ఇంట్లో మొక్కలతో ఆరోగ్యం

ఇంట్లో మొక్కలు పెంచుకోవడం అంటే చాలా మందికి ఇష్టంగానే ఉంటుంది. అవి ఇంటికి సహజ సౌందర్యాన్ని తీసుకువస్తాయి. ఇల్లు చూడటానికి పచ్చగా కలకల లాడుతుంది. ఇంట్లో మొక్కలు పెంచు కోవడం ద్వారా కేవలం ఆకర్షణగా మాత్ర మే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయంటున్నారు వైద్య నిపుణులు. ఇండోర్ ప్లాంట్స్ వల్ల మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని చెబుతున్నారు. ఇంట్లో మొక్కలు పెంచడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

1. ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది: పచ్చని మొక్కలతో సమయం గడపడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతుందని పలు పరిశోధనలు తేల్చాయి. మొక్కల్లో ఒత్తిడి హార్మోన్ అయిన కార్టిసాల్ తక్కువ స్థాయిలో ఉంటుంది. దాని వల్ల ప్రశాంతత, విశ్రాంతిని ప్రోత్సహిస్తుంది. అందువల్లే ఈ మధ్య చాలా ఆసుపత్రులు తమ డిజైన్లలో మార్పులు చేసి మరీ మొక్కల పెంపకంపై ఎక్కువ దృష్టి పెడుతున్నారు.

2. మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: ఇండోర్ మొక్కల పెంచుకోవడం వల్ల ఒత్తిడి స్థాయిలను చాలా వరకు తగ్గించుకోవచ్చు.మొక్కల చుట్టూ ఉండడం వల్ల మీరూ చాలా ప్రశాంతంగా ఫీలవుతుంటారు. దీని వల్ల ఒత్తిడి తగ్గడమే కాదండోయ్ జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

3. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: ఇంట్లో మొక్కలు ఉండడం వల్ల రోగనిరోధక వ్యవస్థను పెంచుకోవచ్చని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. మొక్కలుపైటోన్ సైడ్లను విడుదల చేస్తాయి. ఇవి హానికరమైన బ్యాక్టీరియా మరియు వైరస్ లతో పోరాడడానికి సహాయపడే సహజ రసాయనాలు. మీ ఇంట్లో మొక్కలు ఉండడం వల్ల మీరు అనారోగ్యానికి గురయ్యే అవకాశాలను తగ్గించుకోవచ్చు.

4. మెరుగైన నిద్ర : మొక్కలు ఒత్తిడిని తగ్గిస్తూ విశ్రాంతిని ప్రోత్సహిస్తాయి. లావెండర్ సహా జాస్మిన్ తో సహా కొన్ని మొక్కలు మంచి నిద్రను ప్రోత్సహించడంలో సహాయపడే ఉపశమన ప్రభావాలను కల్గి ఉంటాయి.

కాబట్టి మీరు ఇంట్లో, ఇంటి ఆవరణలో పీలైనంత ఎక్కువగా మొక్కలను పెంచుకోండి. మీ మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక ఆరోగ్యాన్ని బాగు చేసుకోండి.

మామిడి పండును ఎక్కువగా తింటే ఆరోగ్య సమస్యలు వస్తాయా?

మామిడిపండ్లు అంటే ఇష్టం లేదని చెప్పే వారిని నేను ఇంతవరకూ చూడలేదు. ఒక్క మామిడి పండు తింటే తృప్తి కలగదు, కడుపునిండా తిన్నా ఇంకా తహతహలాడు తుంది, అదే మామిడి పండు రుచి ప్రత్యేకత.

అయితే మామిడిపండు ఎక్కువగా తింటే కొన్ని ఆరోగ్య సమస్యలు వస్తాయి కాబట్టి మామిడిపండు ఎక్కువగా తింటే ఎలాంటి సమస్యలు వస్తాయో చూద్దాం.

శరీరంలో చక్కెర పెరుగుతుంది : మీకు డయాబెటిస్ లేకపోయినా, మీరు మామిడిపండ్లను ఎక్కువగా తింటే, చక్కెర కంటెంట్ తరచుగా అలసటను కలిగిస్తుంది, కాబట్టి మామిడిని ఎక్కువగా తినకూడదు, ముఖ్యంగా మీకు డయాబెటిస్ ఉన్నవారు, ఇది మంచిది. మామిడి పండ్లను మితంగా తినండి.

నొప్పి వస్తుంది : మామిడిపండు ఎక్కువగా తింటే కిడ్నీ సమస్యలు వస్తాయి. ఇందులో పీచుపదార్థం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఎక్కువగా తినడం వల్ల కడుపు ఉబ్బరం వస్తుంది కాబట్టి ఎక్కువగా తినకూడదు.

బరువు పెరుగుతారు : మామిడి పండ్లను ఎక్కువగా తినడం వల్ల బరువు పెరుగుతారు. మీరు ఫిటినెస్‌ను కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నట్లయితే, ఒక రోజులో 330 గ్రాముల కంటే ఎక్కువ తినవద్దు, అంటే ఒక మామిడిపండు తింటే సరిపోతుంది.

కృత్రిమంగా పండిన మామిడి పండ్లను ఉపయోగించవద్దు : మార్కెట్‌లో చాలా మామిడి పండ్లు ఉన్నాయి, ఏది కృత్రిమంగా పండించబడిందో, ఏది సహజమో అని మీరు ఆలోచించలేరు. కాండం చూడండి. పండ్లను కృత్రిమ పొడిని ఉపయోగించి పండిస్తే, దాని కాయలు పండవు. అలాగే సహజంగా పండిన మామిడి పండు తింటే తియ్యగా ఉంటుంది, కానీ మామిడికాయను పొడితో పండించారో, ఆ పండు తింటే తెలుస్తుంది, అలాంటి పండు ఇవ్వకండి. అలాగే మామిడికాయల పొడిని పిల్లలకు ఇవ్వకండి, వాటి వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తవచ్చు.

మామిడి పండు ఎప్పుడు తింటే మంచిది? మామిడిపండును ఎప్పుడు కావాలంటే అప్పుడు తినవచ్చు కానీ మామిడి పండును భోజనానికి అరగంట ముందు లేదా భోజనం చేసిన అరగంట తర్వాత తినడం చాలా మంచిది. ఇలా తినడం వల్ల మన శరీరం అందులోని పోషకాలను గ్రహించేలా చేస్తుంది. ఇక నుంచి మిల్క్ షేక్, జ్యూస్ చేసి తాగొచ్చు కానీ మామిడికాయను అలాగే తినండి.

చతుర్మాసంలో ఇవి దానం చేస్తే విష్ణు అనుగ్రహం, లక్ష్మీ కటాక్షం సిద్ధిస్తుంది

మానవులు మాత్రమే కాదు దేవుళ్లు కూడా ఒక నిర్దిష్ట కాలానికి నిద్రపోతారు. ఈ చర్య ఆధ్యాత్మిక కోణం నుంచి కూడా అత్యధిక ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. ఈ ఏడాది జూన్ 29వ తేదీ నుంచి విష్ణువు క్షీర సాగరంలో గాఢ నిద్రలోకి వెళ్లిపోతాడు. దీనినే చతుర్మాసంగా వ్యవహరిస్తారు. విష్ణువు పటాల రాజు బలితో కలిసి నివసిస్తాడని, దేవశయని ఏకాదశి నాడు యోగ నిద్రలో ఉండిపోతాడని భక్తుల విశ్వాసం.

ఆధ్యాత్మిక విశ్వాసాల ప్రకారం శ్రీ మహా విష్ణుఉపు చతుర్మాస సమయంలో 4 నెలల పాటు యోగా నిద్రలోకి వెళ్తాడు. ఈ చతుర్మాస సమయం ఆషాఢమాసంలోని ఏకాదశి నుంచి కార్తీక మాసంలోని ఏకాదశి వరకు ఉంటుంది. ఈ కాలంలో రుషులు, సాధువులు, సన్యాసులు మహావిష్ణువు నామ జపం పఠిస్తూ ఉంటారు. తీర్థయాత్రలూ చేస్తుంటారు. ఇంతటి విశిష్టమైన చతుర్మాసంలో కొన్నింటిని దానం చేస్తే మంచి జరుగుతుందని విశ్వాసం. దానధర్మాలకు గొప్ప సమయంగా భావించే చతుర్మాసంలో ఏం దానం చేయాలి, ఎలాంటి వస్తువులు దానం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.

చతుర్మాసంలో చేయాల్సిన దానాలు:

ఉద్యోగ, వ్యాపారాల్లో పనుల ఒత్తిడి సహజం. అయితే కొందరికి పని ఒత్తిడితో పాటు ఆందోళన కూడా ఉంటుంది. ఈ మధ్యకాలంలో ఉద్యోగాల తొలగింపులు ఎక్కువైపోయాయి. ఎప్పుడు ఎవరి ఉద్యోగం ఊడిపోతుందో ఊహించలేని పరిస్థితి. అలాంటి ఆందోళన ఎదుర్కొంటున్న వారు చతుర్మాసంలో గొడుగు, వస్త్రాలు, బియ్యం, కర్పూరం లాంటివి దానం చేయాలి.

ఫలితంగా ఆ భగవంతుడిని ప్రసన్నం చేసుకోవడంతో పాటు వారి కోరికలు నెరవేరతాయి. ఇలా చేయడం వల్ల వ్యాపార, ఆర్థికాభివృద్ధితో పరిస్థితి మెరుగుపడుతుంది. ఉద్యోగ భద్రత ఏర్పడుతుంది. ఉన్నతోద్యోగుల నుంచి ఒత్తిడి ఉండదు. అలాగే రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో విష్ణు సహస్రనామ స్తోత్రాన్ని పఠించడం వల్ల మంచి ఫలితాలు వస్తాయి.

చతుర్మాస సమయంలో ఏం చేయాలి:

చతుర్మాసంలో మన గ్రంథాల్లో స్వీయ నిగ్రహ కాలం అని కూడా పిలుస్తారు. అంటే మనస్సును నిగ్రహించుకుని కొన్ని పనులు చేయాలి, కొన్ని నివారించాలి.

చతుర్మాసం సమయంలో సూర్యోదయం ముందే నిద్రలేచి స్నానం చేయాలి.

రోజూ విష్ణువును ఆరాధించాలి. రోజూ శుభ్రమైన, ఉతికిన బట్టలే వేసుకోవాలి.

రోజూ విష్ణు మంత్ర పఠనం మరవద్దు.

చతుర్మాసం సమయంలో బ్రహ్మచర్యాన్ని అనుసరించాలి. ఆలుమగలు దూరం ఉండాలి.

చతుర్మాస సమయంలో చేయకూడని పనులు:

చతుర్మాస సమయంలో ఆహార అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

చతుర్మాసంలో మాంసం, మద్యం, వెల్లుల్లి, ఉల్లిపాయ లాంటి వాటికి దూరంగా ఉండాలి.

అబద్ధాలు చెప్పకూడదు. మాంసం, నేరం, వెన్నుపోటు లాంటివి ఎట్టిపరిస్థితుల్లో చేయకూడదు. చతుర్మాసంలో నాలుగు నెలలు ఉంటుంది. ఈ సమయంలో సావన్ నెలలో సాగ్, ఆకుపచ్చ కూరగాయలు తినకూడదు. భడోన్ నెలలో పెరుగు తీసుకోవద్దు. అశ్విన్ మరియు దాల్ నెలలో పాలకు దూరంగా ఉండాలి. కార్తీక్ నెలలో పప్పుధాన్యాలు తినడం నిషిద్ధం.

విద్యార్థులకు విజ్ఞానం

41.గ్రీక్-రోమన్ సాహిత్యంలో, చంద్రగుప్త మౌర్యుడు సాండ్రోకోటస్ అని పిలుస్తారు. ఈ విషయాన్ని ఎవరు మొదట ప్రస్తావించారు?- విలియం జోన్స్
42. ఏ రాజు నాలుగు అశ్వమేధ యాగాలను నిర్వహించాడు? - ప్రవరసేన I
43. యోధుల ప్రధాన ప్రదేశం ఎక్కడ ఉంది?- రోహ్తక్
44: భాష ఆధారంగా రాష్ట్రాలను ఏ సంవత్సరంలో పునర్వ్యవస్థీకరించారు? - క్రీ.శ 1952
45. సున్నం యొక్క రసాయన పేరు ఏమిటి? కాల్షియం ఆక్సైడ్
46: భారతదేశంలో రెపో రేటును ఎవరు సెట్ చేస్తారు? - రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
47: మొక్కలలోని ఆహార ధాన్యాలలో ఏండి పదార్థాల తయారీకి ఏది ప్రధానంగా ఉపయోగించబడుతుంది?- కార్బన్ డయాక్సైడ్ మరియు నైట్రోజన్
48: దక్షిణ ధృవం చేరిన మొదటి వ్యక్తి ఎవరు? - అముండ్‌సెన్
49: ఇప్పటివరకు ప్రపంచంలోని అతిపెద్ద చమురు నిల్వలు ఎక్కడ ఉన్నాయి?- సౌదీ అరేబియా
50: మహాభారతం యొక్క మొదటి పేరు ఏమిటి?- జై సంహిత
51.భారతదేశంలోని ఏ రాష్ట్రంలో కాంచన్‌జంగా పర్వత శిఖరం ఉంది? - సిక్కిం
52.భారత్ సేవక్ సమాజ్ స్థాపకుడు ఎవరు? - గోపాల్ కృష్ణ గోఖలే
53.బౌద్ధమతం యొక్క మూడు రత్నాలు ఏమిటి ? - బుద్ధుడు, ధర్మము, సంఘము
54.జనాభా గణన ఎన్ని సంవత్సరాలలో జరుగుతుంది ? - 10 సంవత్సరాలు
55.కత్తితో ఏ లోహాన్ని సులభంగా కత్తిరించవచ్చు? - సోడియం
56.ఉత్తమ విద్యుత్ వాహకం ? - వెండి
57.సోడా సీటిలో నిమ్మరసం కలిపినప్పుడు, బుడగలు రావడం ప్రారంభమవుతాయి దానికి కారణము ? - కార్బము
58.కత్తిరించిన ఆపిల్ యొక్క రంగు కొంత సమయం తర్వాత గోధుమ రంగులోకి మారుతుంది, ఎందుకు? - ఐరన్ ఆక్సైడ్ ఏర్పడడానికి గాలితో చర్య జరుపుతుంది.
59. నున్నంలో నీరు కలిపినప్పుడు ఏ వాయువు విడుదలవుతుంది? - బొగ్గుపులుసు వాయువు (కార్బన్ డై ఆక్సైడ్)
60. ఉసిరిలో ఏ విటమిన్ పుష్కలంగా లభిస్తుంది ? - విటమిన్ సి

రైతులకు విత్తనాలు పంపిణీ చేసిన మంత్రి అమర్నాథ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కసింకోట మండలంలోని వ్యవసాయదారులకు రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై మంజూరు చేసిన విత్తనాలను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ బుధవారం పంపిణీ చేశారు. స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయం ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులకు మంత్రి అమర్నాథ్ స్వయంగా విత్తనాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీధర్ రాజు, ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, పార్టీ అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు, వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి శ్రీనివాస్, సర్పంచ్ మంత్రి రజిని, ఎంపీపీ సూరిబాబు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మలసాల కిషోర్, అద్దెపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్లకు సూచన

చాలామంది పెన్షనర్లు బ్యాంకులో ఫారం 16పై సంతకం చేయడం ద్వారా సీనియర్ సిటిజన్‌షిప్ రాయితీని క్లెయిమ్ చేస్తూ IT రిటర్న్‌లను దాఖలు చేయరు. కానీ వారు గుర్తించని విషయం ఏమిటంటే, IT దాఖలు చేయకపోవడం ద్వారా వారు ఇక్కడ దిగువ పేర్కొన్న ఒక ప్రధాన సదుపాయాలపై సున్నా పన్ను రిటర్న్‌లను కోల్పోతారు.

పెన్షనర్ ప్రమాద మరణం

చాలా మంది పెన్షనర్లు రిటర్న్‌లను దాఖలు చేయడంలో వెనుకాడతారు. అయితే, పెన్షనర్ ఏదైనా ప్రమాదవశాత్తు మరణించిన సమయంలో IT రిటర్న్‌లను దాఖలు చేయడం వల్ల పెన్షనర్ల కుటుంబానికి గొప్ప ప్రయోజనం ఉంటుందని చూపే ముఖ్యమైన సమాచారం ఇక్కడ ఉంది.

మోటారు వాహనాల చట్టం, 1988లోని సెక్షన్ 166 ప్రకారం (2013 అక్టోబర్ 31, 2013 నాటి SLP (C) నం. 1056 నాటి 2008 సివిల్ అప్పీల్ నం. 9858 ప్రకారం సుప్రీం కోర్టు తీర్పు), ప్రమాదంలో మరణించిన పింఛనుదారుని కుటుంబానికి అతను లేదా ఆమె గత మూడేళ్లుగా ఐటీ రిటర్న్‌లు దాఖలు చేసినట్లయితే, గత మూడేళ్ల సగటు ఆదాయానికి 10 రెట్లు అర్హులు.

ఉదాహరణకు, ఒక పెన్షనర్ యొక్క నెలవారీ పెన్షన్ రూ.25,000/-లు అయితే అతని వార్షిక ఆదాయం రూ.3,00,000లు. మూడు సంవత్సరాల పాటు అతని సగటు ఆదాయం కూడా 3,00,000 అని తేలికగా లెక్కిస్తే, అతని కుటుంబానికి ప్రభుత్వం నుండి 10 రెట్లు 30 లక్షలు - 30,00,000 రూపాయలు లభిస్తాయి. ఐటి రిటర్న్‌లు మినహా ఇతర రుజువులను కోర్టు అంగీకరించదు. కాబట్టి, పెన్షనర్ క్రమం తప్పకుండా ఐటి రిటర్న్‌లను దాఖలు చేయడం, ప్రమాదవశాత్తు మరణించిన పింఛనుదారుని/ అమె కుటుంబానికి పెద్ద ఆర్థిక ఉపశమనం అందించడంలో సహాయపడుతుంది.

ఈ ప్రయోజనం గురించి సమాచారం లేకపోవడం వల్ల IT రిటర్న్‌లను ఫైల్ చేయడంలో విఫలమైతే, అతని మరణంలో పెన్షనర్ కుటుంబానికి భారీ నష్టం జరుగుతుంది.

పండగలా వ్యవసాయం- రైతులకు కొరతలేని సాయం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వ్యవసాయం దండగ అని చంద్రబాబు నాయుడు అంటే, కాదు వ్యవసాయం పండగని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరూపించారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. రైతుల కోసం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసినాణ్యమైన పంటలు పండించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చి జగన్ మోహన్ రెడ్డి రైతులు కళ్ళల్లో ఆనందం చూస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వంరైతులకు రాయితీపై మంజూరు చేసిన విత్తనాలను అందజేసిన అనంతరం అనకాపల్లి మండలం గొల్లపేట, భూపతి పాలెం గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. గొల్లపేట గ్రామంలో సుమారు 7 లక్షల రూపాయలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన ఇంటింటికి మంచినీటి కుళాయిలు పథకాన్ని ఆయన ప్రారంభించారు. అదేవిధంగా ఇక్కడ ఉన్న రామాలయం వద్ద మండప నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు, ఇదే గ్రామంలో ఉన్న ఆంజనేయస్వామి గుడి అభివృద్ధికి రెండు లక్షల రూపాయలు మంత్రి అమర్నాథ్ కేటాయించారు. ఈ గ్రామాలలో ప్రభుత్వ పథకాలు అందుకున్న లబ్ధిదారులకు మంత్రి అమర్నాథ్ లబ్ధి పత్రాలను అందజేశారు. ఇంటింటికి వెళ్లి ప్రజల బాగోగులను తెలుసుకున్నారు. వారితో కాసేపు ముచ్చటించారు. ఈ గ్రామంలో కాలువల సమస్యను పరిష్కరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

అనంతరం మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో రైతులు ఆత్మహత్యలు పెద్ద ఎత్తున జరిగాయని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన ఈ నాలుగు సంవత్సరాలలో రైతుల కష్టాలన్నీ తీరి ఆనందంతో పండగ చేసుకుంటున్నారని అన్నారు. వ్యవసాయం దేశానికి వెన్నెముక అని నమ్మిన జగన్మోహన్ రెడ్డి పంట దిగుబడి పెరిగేందుకు ఎరువులు, విత్తనాలను రాయితీపై అందించడమే కాకుండా, ఆయా పంటలపై వ్యవసాయ శాఖ అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండేలా ఆదేశించారని మంత్రి అమర్నాథ్ చెప్పారు. అనకాపల్లి ప్రాంతం కాబట్టి, రైతులకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందించడానికి తాను సిద్ధంగా ఉన్నానని అమర్నాథ్ భరోసా ఇచ్చారు. వ్యవసాయ రంగంలో గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి ఉన్న తేడాను రైతులు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, పార్టీ సర్పంచులు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అరకు వేలి డిగ్రీ కళాశాల మహిళల వసతి గృహం 3. అంతస్తు భవనం పూర్తి చేయాలి

అరకులోయ, (విశాఖ సమాచారమ్): 2019 ప్రారంభించిన 3 అంతస్తుల భవనం 5వ సంవత్సరం గడుస్తున్నా పూర్తి చేయక పోవడం అధికారులు నిర్లక్ష్యమన్నారు ఎస్ఎఫ్ఐ గర్ల్ కన్వీనర్ కె.ధనలక్ష్మి.

మధ్యలో ఆపేసిన డిగ్రీ కళాశాల మహిళా వసతి గృహం 3 అంతస్తుల భవనం ఇంతవరకు ఎందుకు పూర్తి చేయలేదని కె ధనలక్ష్మి ప్రశ్నించారు. ఈ సందర్భంగా అరకువేలి డిగ్రీ కళాశాల మహిళా వసతి గృహంలో మహిళలతో సమావేశ మయ్యారు. డిగ్రీ కళాశాల మహిళా వసతిగృహం 3 అంతస్తుల భవనం పూర్తి చేయకపోవడం అధికారులు నిర్లక్ష్యమన్నారు. వసతి గృహంలో రూములు సరిపోవటం లేదు. గ్రామాల నుంచి కళాశాలకు సరైన సమయానికి రాలేకపోతున్నాం అన్నారు విద్యార్థినులు. 3 అంతస్తుల భవనాన్ని పూర్తి చేయాలని గతంలో ఏటిడబ్ల్యు గారికి వినతిపత్రం రూపంలో తెలియ జేసినా ఇప్పటి వరకు భవనం పూర్తి చేయకపోవడం అనేది కేవలం గిరిజన విద్యార్థినులపైన అధికారుల నిర్లక్ష్యం అని అన్నారు. ఎస్ఎఫ్ఐ అధికారుల నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తున్నామన్నారు. సుమారు 350మందికి పైన మారుమూల ప్రాంతాలకి చెందిన గిరిజన విద్యార్థినులు వసతి గృహంలో నివాసం ఉంటున్నారు. మూడు అంతస్తుల భవనం పూర్తి చేయాలని, ప్రహరీ గోడ ఏర్పాట్లు పూర్తి చేయాలనీ ఎ టి డబ్ల్యు గారికి వినతిపత్ర రూపంలో తెలియచేశామన్నారు. ప్రజా ప్రతినిధులకు ఎన్నోసార్లు విన్నవించుకున్నా ఇప్పటివరకు ఈ భవనాన్ని పూర్తి చేయకపోవడం, ప్రహరీ గోడ ఏర్పాట్లు చేయకపోవడం రాష్ట్ర ప్రభుత్వం గిరిజన విద్యార్థినుల పైన చిన్నచూపు చూస్తోంది అనడానికి నిదర్శనమన్నారు. వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించకుండా విద్యార్థినులను చదువు నుంచి దూరం చేసున్నారన్నారు. వసతి గృహంలో పాములు, పశువులు ప్రవేశిస్తున్నాయి. మందు గుండాలు ప్రవేశించి అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారన్నారు. మహిళలకు రక్షణ కరువైందని అన్నారు . మహిళకు రక్షణ కల్పించకపోతే భవిష్యత్‌లో డిగ్రీ కళాశాల వసతి గృహం విద్యార్థినులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కాస్ట్లీట్ చార్జీలు కూడా పంపిణీ చేయాలన్నారు గిరిజన విద్యార్థినులకు న్యాయం చేయాలేని ప్రభుత్వానికి భవిష్యత్తులో విద్యార్థిని విద్యార్థులు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు కె. కొండమ్మ, మండల కమిటీ సభ్యులు స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి యువజనోత్సవాల 2023 పోస్టర్ ఆవిష్కరణ

విజయనగరం: జిల్లా పరిషత్ చైర్మన్ వారి కార్యాలయంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) గురువారం యువజనోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో ప్రతిభను ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్ర, ఎం ఆర్ కళాశాల (కోట) సంయుక్త ఆధ్వర్యములో ఎం ఆర్ ఎడ్యుకేషన్ కళాశాల సెమినార్ హాల్లో జూన్ 30న ఉదయం 9.30 గంటలకు యువజనోత్సవాలను నిర్వహిస్తున్నారు అని తెలిపారు. భారత దేశం 2047 అనే థీమ్ తో సృజనాత్మక రచన, కవిత్వం, చిత్రలేఖనం, మొబైల్ ఫొటోగ్రఫీ, ఉపన్యాసం, సాంస్కృతిక /జానపద కళలు వంటి అంశాలపై యువ ఉత్సవ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కొత్తవలస జడ్పీటీసీ సభ్యురాలు వరలక్ష్మి, వేపాడ ఎంపీపీ సతీష్, ఎన్.వై.కె జిల్లా యువ అధికారి ఉజ్వల్, పరిపాలన అధికారి వి.సృష్టి పాల్గొన్నారు. వివరాలకు నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో ఫోన్: 7036485273 నెంబరు నందు సంప్రదించాలన్నారు.

ఉపాధి హామీ కూలీల వేతనాలు తక్షణమే చెల్లించాలి

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం వాడచీపురుపల్లి చెరువు వద్ద గురువారం సిఐటియు ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలు ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ గత ఆరు వారాలుగా వేతనాలు రాక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇంత తీవ్రమైన ఎండలు కాస్తున్నా గతంలో మజ్జిగ పంపిణీ చేసి ఇప్పుడు పంపిణీ చేయకపోవడం విచారకరం అన్నారు.

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా బడ్జెట్లో కేటాయింపులు తగ్గించి పేద ప్రజల పొట్టకొట్టే విధంగా చర్యలు చేపడుతోంది. ఇటువంటి విధానానికి వ్యతిరేకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉపాధి కూలీలంతా ఐక్యమై పోరాడాలని పిలుపునిచ్చారు. గతంలో మాదిరిగా చేసవి అలవెన్సు 30%, తట్ట, పార, గునపానికి డబ్బులు, ట్రావెలింగ్, పే స్లిప్పులు, ప్రతివారం డబ్బులు, కొలతలతో సంబంధం లేకుండా ప్రభుత్వం ప్రకటించిన వేతనం ఇవ్వాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్వతి, పరహాలమ్మ, మానిక, పరలక్ష్మి, రమణమ్మ, అప్పల నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆహ్లాదంగా జాతీయ కెమెరా దినోత్సవం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వాల్తేరు ఫొటోగ్రఫిక్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ కెమెరా దినోత్సవం గురువారం వి.యం.ఆర్.డి.ఏ. పార్కు (పుడా పార్కు)లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పురాతన కెమెరాలు 1940వ సంవత్సరంలో వాడిన కెమెరాల నుండి 2023లో ఉపయోగంలో ఉన్న అత్యాధునిక కెమెరాల వరకు ప్రదర్శించటం జరిగింది. ఈ కార్యక్రమానికి సీ షార్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు కె. ఎస్. సాయి ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై కెమెరా ప్రదర్శనలో పురాతన కెమెరాలు సేకరించిన డి. వి. ఎస్. కృష్ణంరాజుకి సన్మానం చేసి అభినందనలు తెలియజేసారు. ఈ ప్రదర్శన పెద్ద ఎత్తున తిలకించిన ప్రజలు, పూర్వపు రోజులు గుర్తు చేసిన వాల్తేర్ ఫొటోగ్రాఫిక్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శి పి.ఎస్.సేతు, యం.వి.శ్రీనివాస రెడ్డి (సీనియర్ ఫొటో జర్నలిస్ట్‌ల) తో పాటు సొసైటీ సభ్యులు రామరాజు, డా.రిపీష్ గొల్లపూడి, వి. వెంకటేశ్వరావు, జగపతి రాజు, సన్నీ, కె. యం. కె. రమేష్, ప్రసాద్‌లను అభినందించారు.

నేటి ఆధ్యాత్మిక సూక్తి

లౌకికమైనా, ఆధ్యాత్మికమైనా విజయానికి కీలకం ఏమిటి? పవిత్రమైన బ్రీడ్ సందర్భంగా, భగవాన్ మనం పెంపొందించుకోవాల్సిన ఆరు లక్షణాలను ప్రేమతో గుర్తుచేస్తాడు.

ఎక్కడైతే ఉత్సాహం, దృఢ సంకల్పం, ధైర్యం, తెలివితేటలు, సామర్థ్యం మరియు వీరత్వం అనే ఆరు గుణాలు ఉంటాయో, అక్కడ దైవిక సహాయం కనిపిస్తుంది.

ప్రేమ స్వరూపులు ఏ రంగంలోనైనా, ఏ సమయంలోనైనా, ఈ ఆరు అమూల్యమైన గుణాలు కలిగిన ఏ మనిషికైనా విజయం ఖాయం. ఈ లక్షణాలు మనిషి సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడతాయి. ఈ ఆరు గుణాలు ఉన్న వ్యక్తికే అన్ని విజయాలు వస్తాయి.

అయితే, ఈ లక్షణాలు ఎప్పటికప్పుడు వివిధ ఇబ్బందులను ఎదుర్కొంటాయి. ఒక విద్యార్థి వివిధ పరీక్షలను ఎదుర్కోవలసి వచ్చినట్లే, ఈ లక్షణాలు కూడా పరీక్షలకు లోబడి ఉంటాయి. ఇటువంటి పరీక్షలు ఒకరి ఉన్నత విజయాలకు సోపానాలుగా పరిగణించాలి. ఈ పరీక్షలు నష్టాలు, ఇబ్బందులు, బాధలు, బాధలు మరియు అపకీర్తి రూపంలో ఉంటాయి. ఈ కష్టాలను ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో అధిగమించి ముందుకు సాగాలి.

ముఖ్యంగా విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి. ఆత్మవిశ్వాసం లేకుండా ఆరు గుణాలు పొందలేము. నిజానికి ఆత్మవిశ్వాసం ప్రతి వ్యక్తికి ప్రాణం పోయాలి.

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య ప్రసంగం

గడప గడపలో సంక్షేమం - సంతోషం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 54 వార్డు శివనగర సచివాలయం పరిధి మహారాణి వీధి, సాయినగర్, లక్ష్మీ నగర్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నేడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు 54 వార్డు కార్పొరేటర్ చల్లా రజిని, ఈశ్వరరావుతో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ - ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు.

ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వము ఇలాంటి కార్యక్రమం చేపట్టలేదని, ప్రజలే ప్రజా ప్రతినిధులు దగ్గరకు వెళ్లి సమస్యలు చెప్పుకునే వారని కానీ ఇప్పుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రజా ప్రతినిధులే గడప గడపకి వెళ్లి ప్రజలును కలుసుకొని వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కె.పి రత్నాకర్, బి.సి విభాగం జోనల్ ఇన్‌చార్జ్ తుళ్ళి చంద్రశేఖర్, 54 వార్డు నాయకులు చిరంజీవి, అచ్చుతరావు, ప్రసాద్, శంకర్, రమణమ్మ, గౌరీ ప్రసాద్, చల్లా వెంకటేష్, దిలీప్, రమేష్, శ్రీనివాస్, రాము, సోమేశ్, రాధాకృష్ణ, వి.శ్రీను, నాగరాజు, దేముడు, పాలన్న, దంతు, హరినాథ్, పావని, పై లేష్, సీనియర్ నాయకులు షేఖ్ బాబ్జి, బి.గోవింద్, వసంతల అప్పారావు, బోగవల్లి గోవింద్, హరిపట్నాయక్, గురువోజి, నదరం జ్ఞానేశ్, వెంకటేష్, సంతోష్, రాము, ఆశోక్, అలజంగి క్రిష్ణ, జీవీఎంసీ అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైకాపాలోనే కొనసాగుతా!

పరవాడ, (విశాఖ సమాచారమ్): వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ స్థాపించినప్పటి నుండి నేటి వరకు పార్టీ కార్యక్రమంలో పదవులకు ఆశపడకుండా ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి పైన అభిమానంతో నేటి వరకు పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని, అహర్నిశలు కష్టపడ్డామని, పార్టీలోనే కొనసాగుతామని పరవాడ గ్రామానికి చెందిన పైల హరీష్ అంటున్నారు. పార్టీ అవిర్భావం నుండి నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యేను వ్యక్తిగా చూడకుండా పార్టీ కోసం, ఎమ్మెల్యే గెలుపు కోసం కృషి చేశామని అన్నారు. నా వ్యక్తిగతానికి గాని, స్వలాభం కోసం గాని పార్టీని ఏనాడు వాడుకోలేదని, పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు ఎప్పుడు చేయలేదని, నియోజకవర్గ పరిధిలో జగన్మోహన్ రెడ్డి ఎవరిని నిలబెట్టినా గెలుపు కోసమే కృషి చేస్తానని అన్నారు. నియోజకవర్గన్ని ఏలుతున్న ఒక నాయకుడు గెలుపుకోసం అహర్నిశలు కష్టపడితే అతనికి ఉన్న అనుమానం అనే వ్యాధితో ఏమి జరుగుతుంది అనే భయంతో కరుడ గట్టిన కార్యకర్తలను పార్టీ పిదేయులను నియోజకవర్గ పరిధిలో చాలా మందిని వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీకి దూరం చేస్తున్నారన్నారు. ఈ అనుమానం అనే వ్యాధి ఎప్పుడు పోతుందో అప్పుడే పార్టీ కార్యకర్తలు నాయకులు బాగుంటారు. మేము ఏదైనా తప్పు చేసి ఉంటే మా నుండి వివరణ తీసుకోకుండా మా పై అపనిందలు వేస్తూ సామాజిక మాధ్యమాలలో మా పై వచ్చిన వార్తలను నేను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. రాబోయే కాలంలో కూడా వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ లోనే ఉంటాను, పార్టీ గెలుపుకోసమే కష్ట పడతాను అన్నారు. మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడానికి నాచేతు అహర్నిశలు కష్టపడతానని హరీష్ అన్నారు.

కోట ఉరట్లలో
గడప గడపకి మన ప్రభుత్వం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కోటఉరట్ల మండలం కైలాసపట్నం గ్రామంలో గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో రెండో రోజు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గొల్ల బాబురావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసమండలి సభ్యులు డివి సూర్యనారాయణరాజు, జడ్పిటిసి సభ్యులు సిద్ధాబత్తుల సత్యనారాయణ, ఉమాదేవి, ఎంపీటీసీ సేనాపతి, రమణ, సర్పంచ్ పెన్నాడ నూకరత్నం, ఉపసర్పంచ్ శ్రీమంతుడు, నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి సభ్యులు వంతర వెంకటలక్ష్మి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు మేడిశెట్టి నానాజి, మండల ఉన్నత అధికారులు, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షునిగా బొడ్డేడ ప్రసాద్
అభినందించిన మంత్రి అమర్నాథ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రస్తుతం బాధ్యతలు నిర్వహిస్తున్న బొడ్డేడ ప్రసాద్‌ను అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షునిగా పార్టీ అధిష్ఠానం నియమించింది. ఇప్పటివరకు ఈ స్థానంలో చోడవరం శాసనసభ్యుడు కరణం ధర్మశ్రీ బాధ్యతలు నిర్వహించారు. ఆ బాధ్యతలను ఇప్పుడు బొడ్డేడ ప్రసాద్‌కు అప్పగిస్తూ పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బొడ్డేడ ప్రసాద్ బుధవారం సాయంత్రం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ గృహానికి వచ్చి ఆయనను సత్కరించారు. అనంతరం అమర్నాథ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. కార్యకర్తలందరిని కలుపుకొని వెళ్లాలని ఆయన దిశా నిర్దేశం చేశారు.

దళితుడిని ప్రేమించిందని
కూతురు గొంతు కోసిన తండ్రి

దళిత యువకుడిని ప్రేమించిందన్న కారణంతో కన్న కూతుర్ని కడతేర్చాడు ఓ తండ్రి. ఎస్సీ యువకుడిని ప్రేమించి పరువు తీసాడంటూ కడుపున పుట్టిన బిడ్డ అనే జాలి కూడా లేకుండా గొంతు కోసి కీర్తిని చంపేశాడు తండ్రి కృష్ణమూర్తి. ప్రేమ వ్యవహారంలో తండ్రి చేతిలో బలైపోయింది కీర్తి. ఎస్సీ యువకుడు గంగాధర్‌ను ప్రేమించడం కీర్తి పాలిట శాపంగా మారింది. ఈ దారుణ ఘటన కర్నాటకలోని కోలార్ జిల్లా బంగారు పేటలో చోటుచేసుకుంది. తన ప్రియురాలు కీర్తి చనిపోయిందన్న విషయం తెలుసుకున్న గంగాధర్ ఆ బాధను తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడు. రైలు కింద పడి సూసైడ్ చేసుకున్నాడు. కీర్తి, గంగాధర్ రెండేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. వీరిద్దరి ప్రేమపెళ్లిని నిరాకరించాడు కీర్తి తండ్రి కృష్ణమూర్తి. కేసు నమోదు చేసుకున్న కామసముద్రం పోలీసులు నిందితుడు కృష్ణమూర్తిని అదుపులోకి తీసుకున్నారు.

ఎన్టిపిసి మెయిన్ గేట్ వద్ద మూడవరోజు కొనసాగిన నిరసన

పరవాడ, (విశాఖ సమాచారమ్): సింహాద్రి ఎన్టీపీసీ మెయిన్ గేట్ వద్ద మూడవ రోజు కార్మికులకు స్పెషల్ అలవెన్స్ వర్తింప చేయాలని బి.ఎం.ఎస్, టిఎన్టియుసి ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమానికి టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మానవరపు అప్పలనాయుడు, బిఎంఎస్ అధ్యక్షులు బొట్టా రమణ పాల్గొని కార్మికుల సమస్యలపై మాట్లాడారు. ఆలాగే ఈ నిరసన కార్యక్రమం చేయడం వలన ఎన్టిపిసి యాజమాన్యం దిగివచ్చి చర్చలకు పిలుస్తామని తెలియజేశారు కాని ఇంతవరకు ఎటువంటి చర్చలు జరపలేదు. కావున చర్చలు జరిగేంతవరకు ఈ నిరసన కార్యక్రమం కొనసాగిస్తామని తెలియజేశారు. ముఖ్యంగా స్పెషల్ అలవెన్స్ అగ్రిమెంట్ వెంటనే చేయాలని, రైల్వేట్రాక్‌లో పనిచేసిన కార్మికులకు ట్రావెలింగ్ అలవెన్స్, పరిశ్రమలో ఏర్పాటుచేసిన మెడికల్ పరీక్షలు ఎత్తివేయాలని, కార్మికులు అదరికీ ఒకే రకమైనటు వంటి గేటుపాస్ వర్తింప చేయాలని, అన్‌స్కిల్డ్ కార్మికులను సేమిస్కిల్డ్, సెమిస్కిల్డ్ కార్మికులకు, స్కిల్డ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ కే. సతీష్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కుంచరాజు, నాగభూషణం, శ్రీనివాస్, బాలాజి, నాగేశ్వరరావు, అధిక సంఖ్యలో కార్మికు లు పాల్గొన్నారు.

వైసీపీనేతల కృషితో బలభద్రపురం రైతుల ఇన్సూరెన్స్ పండింది

బిక్కవోలు, (విశాఖ సమాచారమ్): బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామ రైతులకు వ్యవసాయ శాఖ శుభవార్త అందించింది. 2022 సంవత్సరం ఖరీఫ్ పంట సమయంలో భారీవర్షాల కారణంగా విపరీతంగా పంట నష్టపోయిన రైతుల పక్షాన గ్రామ వైసీపీ అధ్యక్షుడు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు నల్లమిల్లి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ఎంపీటీసీ సభ్యుడు మేడపాటి అనందరెడ్డి, గ్రామ వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ఎస్.వి.వి. సత్యన్నారాయణ రెడ్డి, గ్రామవైసీపీ నాయకుడు తేతలి శ్రీనివాసరెడ్లలు సమైక్యంగా జరిపిన కృషి ఫలించింది. రైతులకు గతంలో ఎన్నడూ లేని రీతిలో భారీ మొత్తం మంజూరయ్యింది. వైసీపీ నేతల బృందం, నష్టపోయిన రైతుల పొలాలాన్నింటిని అధికారుల బృందం సందర్శించేటట్లు చేసి, నష్టపరిహారాన్ని సక్రమంగా అంచనా వేసేటట్లు జరిపిన ప్రయత్నాలతో గ్రామ రైతులకు 2,50,25,120.00రూపాయల ఇన్సూరెన్స్ మొత్తం మంజూరయ్యేందుకు కారకులయ్యారు. పంట నష్టపోయిన 1991.31 ఎకరాలకు సంబంధించి ఎకరాకు 12,567.00 వంతున మంజూరయ్యింది. ఈ ఇన్సూరెన్స్ పరిహారం విషయంలో గ్రామ ఉపసర్పంచ్ కూడా అయిన నల్లమిల్లి వెంకటరెడ్డి తీసుకున్న చొరవతో వ్యవసాయ శాఖ, సంబంధిత ప్రభుత్వ అధికారులు పంట నష్టాన్ని సక్రమంగా అంచనా వేసి, తదనుగుణంగా భారీ మొత్తం మంజూరు అయ్యిందని గ్రామ రైతులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ మంజూరైన ఇన్సూరెన్స్ మొత్తం నష్టపోయిన రైతుల ఖాతాలలో ఒక నెల రోజుల్లోగా పడుతుందని వ్యవసాయశాఖ అధికారులు తెలిపినట్లు గ్రామ వైసీపీ అధ్యక్షుడు వెంకటరెడ్డి తెలిపారు.

ఓటర్ లిస్ట్ అంతా తప్పుల తడక
జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి మురళి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): 80వార్డులో ఉన్న (పాత 23వార్డు) 229,231,232 బూత్ ల ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమము జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి,బూత్ కన్వీనర్ బొడ్డేడ మురళి బూత్ ఏజెంట్ల సమక్షంలో గురువారం ఓటర్ వెరిఫికేషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూఓటరుకు వ్యక్తిగత నోటీసు ఇవ్వకుండా ఫారం-7 లేకుండా నోటీసు బోర్డులు, వెబ్సైట్లో పెట్టకుండా ప్రతివారం పార్టీలకు సమాచారం ఇవ్వకుండా ఓట్ల తొలగింపు చేయడం చాలా దుర్మార్గమైన చర్యని మురళి ఆవేదన వ్యక్తం చేసారు.ప్రజల మన్నన పొంది వారి ఓట్లతో గెలవాలనుకోవడం రాజకీయం కాని విపక్షాల సానుభూతిపరులు,కార్యకర్తలు, మద్దతుదారుల ఓట్లను తీసేసి గెలవాలను కోవడం 'అరాచకీయం! అని రాష్ట్రంలో ఇప్పుడు అదే నడుస్తోందని అధికారంలో ఉన్న పార్టీ తన యంత్రాంగాన్ని ఉపయోగించి ఎడా పెడా ఓట్లు తొలగించి న ప్రమాదాన్ని ఎన్నికల కమిషన్ ఎప్పుడో పసిగట్టిందని అందుకే ఓట్లు తొలగించడానికి ఒక నిర్దిష్టమైన నియమ నిబంధనలను రూపొందించిందని మురళి అన్నారు.దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాల సవరణ కార్యక్రమం చేపట్టిన సందర్భంగా ఎన్నికల కమిషన్ గత నెల 29వ తేదీన కొన్ని ఆదేశాలు జారీ చేసిందని పీటీ ప్రకారం ఒకరి ఓటు తీసేయడం అంత సులభం కాదని ఓట్లను ఇష్టాసారం చెల్లాచెదురు చేయడమూ కుదరదని ఈసీ ఆదేశాలను ఒక్కసారి పరిశీలిస్తే...ఒకటికంటే ఎక్కువ ఉంటే....ఒక ఓటరుకు వేర్వేరు చోట్ల ఓట్లు ఉంటే వాటిని తొలగించే సమయంలో ముందుగా సంబంధిత ఓటరుకు వ్యక్తిగత నోటీసివ్వాలని ఆ తర్వాత క్షేత్ర స్థాయి పరిశీలన జరపాలని తొలగింపు సమాచారం ఆ బూత్ పరిధిలోని రాజకీయ పార్టీల ఏజెంట్లకు ముందుగా చెప్పి అప్పుడు ఆ ఓటును తీసివేయాలి తప్ప ఎలా పడితే అలా తీసివేస్తే ఎన్నికల కమిషన్ తీసుకునే చర్యలకు పూర్తి బాధ్యులు అవుతారని మురళి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బూత్ ఏజెంట్లు కోయిలాడ సత్యనారాయణ నూరిశెట్టి నాగు కర్రి శివ పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయానికి అతి సమీపంలో విహరిస్తున్న లోహ విహంగాలు

తిరుమలలో మరోసారి విమానాలు శ్రీవారి ఆలయం సమీపంలో వెళ్లాయి.ఆగమ శాస్త్ర నియమావళి ప్రకారం శ్రీవారి ఆలయంపై విమానాలు, హెలికాప్టర్లు ఎగరడం నిషిద్ధం. ఈ మధ్య కాలంలో తరచూ శ్రీవారి ఆలయం మీదుగా విమానాలు వెళ్లటం పైన ఆందోళన వ్యక్తం అవుతోంది. భక్తుల మనోభావాలకు సంబంధించిన అంశం కావటంతో దీని పైన పలుమార్లు టీటీడీ అధికార్లు పౌర విమానయాన శాఖ అధికారులతో సంప్రదింపులు జరిపారు. అయినా, కేంద్రం స్పందించటం లేదు.

ఆగమశాస్త్రం ప్రకారం

ఆగమశాస్త్ర నియామవళి ప్రకారం శ్రీవారి ఆలయంపై విమానాలు, హెలికాప్టర్లు ఎగరకూడదు. కొంత కాలంగా తరచూ శ్రీవారి ఆలయం వెంగమాంబ నిత్యాన్నదాన సత్రం మీదుగా విమానాలు వెళ్లటం పై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత వారం వరుసగా ఒకే రోజు మూడు విమానాలు శ్రీవారి ఆలయం మీదుగా వెళ్లాయి.

స్వామివారి ఆలయం సమీపం నుంచే ఇవి వెళ్లడంతో తీవ్ర కలకలం రేగింది. తిరుమల గగనతలంలో హెలికాప్టర్లు ప్రయాణించడంపై టీటీడీ అప్రమత్తమైంది. ఆ హెలికాప్టర్లు ఎక్కడివన్న దానిపై టీటీడీ విజిలెన్స్ అధికారులు సమాచారం సేకరించే ప్రయత్నం చేసారు. పదే పదే శ్రీవారి ఆలయం మీదుగా విమానాలు వెళ్లటం పైన టీటీడీ వెంటనే కేంద్రంతో చర్చించింది.

అయితే, తాము ఈ నిబంధన అమలు చేయటం వీలుకాదని ఆ శాఖ ఉన్నతాధికారులు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. రక్షణ పరంగా సమస్య ఉన్న ప్రాంతాలను నో ఫ్లయింగ్ జోన్ గా ప్రకటిస్తారు. తిరుమలకు ఉన్న ప్రత్యేకత, విశిష్ఠత కారణంగా నో ఫ్లయింగ్ జోన్ లోకి తీసుకురావాలని ప్రతిపాదించినా కేంద్రం నుంచి సానుకూల స్పందన లేదు.

దీంతో తిరుమల మీదుగా విమానాలు, హెలికాప్టర్లు వెళ్లిన సమయంలో టీటీడీ అధికారులు విమానయాన శాఖకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకుంటున్నారు. ఆ విమానాలు రాకపోకలపైన ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిఘా వర్గాల హెచ్చరికల నేపథ్యంలో తిరుమలలో ఆక్టోపస్ భద్రతా సిబ్బందితో పహరా ఏర్పాటు చేసారు.

కేంద్రం స్పందించినా, నిఘా వర్గాల హెచ్చరికల నేపథ్యంలో తిరుమలలో ఆక్టోపస్ భద్రతా సిబ్బందితో పహరా ఏర్పాటు చేసారు. గగనతలంలో మాత్రం సమస్యగా మారుతోంది. నెల రోజుల సమయంలో మూడు సార్లు విమానాలు ఇలా ఆలయానికి అతి సమీపంలో ప్రయాణించటంపై భక్తులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా కేంద్రం స్పందించి ఆలయ సమీపంలో విమానాల రాకపోకలపై నిషేధం విధించేలా చర్యలు తీసుకోవాలనేది భక్తుల కోరిక. ఇప్పటికైనా కేంద్రం స్పందిస్తుందా లేదా చూడాలి.

జర్నలిస్టు మోహన్ కు ఆర్థిక సహాయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సీనియర్ జర్నలిస్ట్ ముత్యాల మోహన్ కు విశాఖ స్మార్ట్ సిటీ వీడియో జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అండగా నిలిచింది. డాబాగార్డెన్స్ ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో మోహన్‌కు వైద్య ఖర్చుల నిమిత్తం అసోసియేషన్ నేతలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు దుర్గాప్రసాద్, సత్య ప్రసాద్‌లు మాట్లాడుతూ వీడియో జర్నలిస్టులకు కష్టకాలంలో సహాయ సహకారాలు అందిస్తు న్నామని దుర్గాప్రసాద్, సత్యప్రసాద్‌లు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా వీడియో జర్నలిస్టుల సంక్షేమానికి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకు సభ్యులందరూ తమకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రవి, కోశాధికారి చంద్రశేఖర్, మదన్, టీవీఎన్ ప్రసాద్, సన్ని పలువురు సభ్యులు పాల్గొన్నారు.

"ఆర్థిక అవగాహన"పై విద్యార్థులకు క్విజ్ పోటీలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): విద్యార్థులలో ఆర్థిక చైతన్యం కలిగించేందుకు ఆర్.బి.ఐ. వారి ఆదేశాల ప్రకారం విద్యార్థులకు ఆర్థిక అవగాహనపై క్విజ్ పోటీలు ఏర్పాటు చేసినట్లు లీడ్ బ్యాంకు మేనేజర్ కే. సత్య నారాయణ తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 8,9,10 తరగతి విద్యార్థులకు బ్యాంకు అధికారులు మండల కేంద్రంలో క్విజ్ పోటీలు నిర్వహించారని, ప్రతి మండలంలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా సర్టిఫికెట్‌తో పాటు రూ.10000/-, రూ.7500/-, రూ.5000/- రూపాయల పంతున ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా ప్రైజ్ మని అందజేశారు. మండలంలో గెలుపొందిన వారికి మరలా జిల్లా స్థాయిలో పరీక్ష నిర్వహించారు. ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో విద్యార్థిని విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నట్లు తెలిపారు. వారికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మెరిట్ సర్టిఫికేట్‌లు ఇచ్చారు.

భారతదేశంలోని 10 మంది కస్టమర్లలో 9 మంది సేఫ్టీ రేటింగ్ ఉన్న కార్లను కోరుకుంటున్నారని తాజా అధ్యయనం వెల్లడించింది

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వ్యక్తిగత కారును ఎంచుకోవాల్సి వచ్చినప్పుడు, వారి ఫీచర్ ప్రాధాన్యతలను అంచనా వేయడానికి కస్టమర్‌లపై ఒక అధ్యయనం నిర్వహించబడింది. ఈ సర్వేను స్కోడా ఆటో ఇండియా చేసింది మరియు NIQ BASES నిర్వహించింది. భారతదేశంలోని అన్ని కార్లు సేఫ్టీ రేటింగ్‌ను కలిగి ఉండాలని భావించిన 10 మంది కస్టమర్లలో 9 మంది కస్టమర్‌లు కారు యొక్క సేఫ్టీ ఫీచర్ పట్ల భారీ మొగ్గు చూపుతున్నారని ఇది వెల్లడించింది. క్రాష్-రేటింగ్‌లు మరియు ఎయిర్‌బ్యాగ్‌ల సంఖ్య అనేవి వినియోగదారు కారు కొనుగోలు నిర్ణయాన్ని ప్రభావితం చేసే మొదటి రెండు ఫీచర్లు అని సర్వే ఫలితాలు తెలిపాయి. జనాదరణ పొందిన ఫీచర్లలో ఒకటైన ఫ్యూయల్-ఎఫిషియన్సీ మూడవ స్థానాన్ని ఆక్రమించింది.

దాదాపు 67% మంది ప్రతివాదులు ప్రస్తుతం రూ. 5 లక్షల కంటే ఎక్కువ విలువ గల కారును కలిగి ఉన్న కారు యజమానులు. దాదాపు 33% మంది కారును కలిగి లేరు, కానీ ఒక సంవత్సరంలోపు రూ. 5 లక్షలకు పైగా గల కారును కొనుగోలు చేయాలని భావిస్తున్నారు. SEC A మరియు B బ్రాకెట్‌లోని 18 మరియు 54 సంవత్సరాల మధ్య వయస్సు గల వ్యక్తులపై సర్వే నిర్వహించబడింది, ప్రతివాదులు 80% పురుషులు మరియు 20% స్త్రీలు.

కారు క్రాష్ రేటింగ్ 22.3% ప్రాముఖ్యత స్కోర్‌తో కస్టమర్ కారు కొనుగోలు నిర్ణయంలో అగ్రస్థానంలో ఉంది, తర్వాత 21.6% ప్రాముఖ్యత స్కోర్‌తో ఎయిర్‌బ్యాగ్‌ల సంఖ్య. కారును కొనుగోలు చేసేటప్పుడు 15.0% ప్రాముఖ్యత స్కోర్‌తో ఫ్యూయల్ ఎఫిషియన్సీ మూడవ అత్యంత ముఖ్యమైన ఫీచర్‌గా ఉద్భవించింది.

కార్ల క్రాష్ రేటింగ్ విషయానికి వస్తే, 5-స్టార్ రేటింగ్ కోసం గరిష్టంగా 22.2% కస్టమర్ ప్రాధాన్యత గమనించబడింది, తర్వాత 4-స్టార్ రేటింగ్ కోసం 21.3% ప్రాధాన్యత ఉంది. సున్నా యొక్క క్రాష్ రేటింగ్ కేవలం 6.8% స్కోర్‌తో అతి తక్కువ ప్రాధాన్యతనిస్తుంది.

క్రాష్ టెస్ట్‌లపై 2 సెట్ల 5-స్టార్ సేఫ్టీ రేటింగ్‌ల గురించిన అవగాహన దాదాపు 76% వద్ద ఉండగా, భారతదేశంలోని మొత్తం కస్టమర్‌లలో కేవలం 30% మంది మాత్రమే పిల్లల/వెనుక కూర్చునే వారి సేఫ్టీ రేటింగ్‌ను ఆ రెండు సెట్‌లలో ఒకటిగా గుర్తించారు.

బొట్ట ముత్యాలరావుకు ఎమ్మెల్యే పరామర్శ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఇటీవల కుమార్తెను కోల్పోయి దుఃఖ సాగరంలో వున్న వైఎస్సార్సీపీ 88 యూత్ అధ్యక్షుడు బొట్ట ముత్యాలరావును పెందుర్తి ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజు గురువారం పరామర్శించారు. వెదుళ్ళనవ లోని బొట్ట ముత్యాలరావు స్వగృహం వద్ద ఆయనను ఎమ్మెల్యే ఓదార్చి ధైర్యం చెప్పారు. వార్డ్ వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు గంజెడ్డి మహాలక్ష్మి నాయుడుతో కలిసి ఎమ్మెల్యే పరామర్శకు వచ్చారు. తనకు ప్రాణప్రదమైన కుమార్తె మంజుశ్రీని అకాలంలో కోల్పోతానని కలలో కూడా అనుకోలేదని ఈ సందర్భంగా ముత్యాల రావు ఆవేదన వ్యక్తం చేశారు. జనన మరణాలు దైవాధీనాలని, గుండె దిటవు చేసుకుని ధైర్యంగా ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వర్గీయ మంజుశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వార్డు వైఎస్ఆర్సీపీ నాయకులు, గ్రామ పెద్దలు, వైసీపీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భవన యజమానుల అంగీకారంతోనే విస్తరణ పనులు

జోనల్ కమిషనర్ శివప్రసాద్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 2018 సంవత్సరంలో రహదారి విస్తరణ క్రమంలో ప్రజల నుండి అభిప్రాయ సేకరణ చేయడం జరిగిందని 4వ జోన్ కమిషనర్ శివప్రసాద్ గురువారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. మహా విశాఖ నగరపాలక సంస్థ పరిధిలోని ప్రసిద్ధి చెందిన జగదాంబ కూడలి నుండి పాత పోస్ట్ ఆఫీస్ వరకు పూర్ణా మార్కెట్ , విశాఖ పోర్టుకు వెళ్లే మార్గం నిత్యం రద్దీతో ఉన్నందున వాహన చోదకులకు, పాదచారులకు ఇబ్బందులు కలుగుతున్న దృష్ట్యా జివిఎంసి యంత్రాంగం రహదారి విస్తరణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా 2018వ సంవత్సరంలో ప్రజల అభిప్రాయాన్ని సేకరించి 100 అడుగుల రహదారి నుండి 60 అడుగులకు కుదించడం జరిగిందని, 60 అడుగుల రహదారి విస్తరణ కొరకు సుమారు 200 మంది అనుమతి తెలుపుతూ అంగీకార పత్రం అందజేశారని, ఆ క్రమంలో కొంతమంది స్థల యజమానులకు సప్తపరిహారం, టిడిఆర్ లను ఇదివరకే జారీ చేశామన్నారు.

ప్రస్తుతం సుమారు 2.4 కిలోమీటర్ల రహదారి విస్తరణ జరుగుతుండని దీనికి రోడ్ డెవలప్మెంట్ ప్లాన్ మంజూరు అయిందని, అందు సుమారు 442 ఆస్తులు రహదారి విస్తరణలో ఉన్నాయన్నారు. ఇందులో 26 భవనాలు రోడ్డు విస్తరణకు ఆటంకం కలగలేదని, 40 భవన యజమానులు గతంలో అనుమతి తెలిపి ఉన్నారని, 2018లో సుమారు 22 టిడిఆర్ లు జారీ చేశామన్నారు. 3 టిడిఆర్ లు ప్రస్తుతం జారీ చేశామని, 77 టిడిఆర్‌లు కమిషనర్ అనుమతి పొందాయని తెలిపారు. జివిఎంసి, దేవాదాయ శాఖ దుకాణాలు తొలగింపు పక్రియ జరుగుతుందన్నారు. అలాగే రోడ్డు రికార్డులు పరంగా 60 అడుగుల రోడ్డును ఆక్రమణ, జివిఎంసి ఇదివరకే టిడిఆర్‌లు ఇచ్చిన భవనాలను శాఖపరంగా తొలగించడం జరిగిందన్నారు. రహదారి విస్తరణకు సహకరించిన పేకేటి నారాయణరావు, పేకేటి కామేశ్వరరావు టిడిఆర్ బాండ్లను కమిషనర్ ఆమోదించినందున జోనల్ కమిషనర్ వారిచే స్థల యజమానులకు అందించడం జరిగిందన్నారు.

దొరికిన మిస్సింగ్ స్టూడెంట్స్

గాజువాక, (విశాఖ సమాచారమ్): గత ఐదు రోజులగా కనపిస్తుతున్న ఇంటర్ సెకండియర్ విద్యార్థుల మిస్సింగ్ కేసులో శ్రీ చైతన్య కాలేజ్ విద్యార్థులు అచూకీ లభ్యమైంది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో ఉన్నట్టు సమాచారం అందుకున్న పోలీసులు, దిలీప్ కుటుంబ సభ్యులు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కి వెళ్లి అక్కడ ఉన్న ముగ్గురు విద్యార్థులను సికింద్రాబాద్ నుంచి విశాఖ తీసుకొచ్చారు.

గాజువాకలో ఘనంగా బక్రీద్ వేడుకలు

పాల్గొన్న ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

గాజువాక, (విశాఖ సమాచారమ్): బక్రీద్ పర్వదినం సందర్భంగా. గాజువాకలో వేలాది మంది ముస్లిం సోదరులు మసీదులలో భక్తితో శ్రద్ధతో ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైస్సార్ సీపీ ఇన్‌చార్జి తిప్పల దేవన్ రెడ్డి పాల్గొ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ బక్రీద్ పండగ నాడు త్యాగం చేసే ఆచారాన్ని పాటిస్తారని అన్నారు. ఈ రోజు ముస్లిం సోదరులు ఒకరికి ఒకరు ఇచ్చి పుచ్చుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, వార్డు కార్పొరేటర్ లో ముస్లిం పెద్దలు వేలాది మంది ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

48వ వార్డులో గుడ్‌మార్నింగ్ గంకల కార్యక్రమం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ ఉత్తర నియోజకవర్గం 48వ వార్డులో వార్డ్ కార్పొరేటర్, జివిఎంసి భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం చేస్తూ వార్డు అభివృద్ధిలో పాటా పాటీ - గంకలకు మరేవ్వరు రాలేరు సాటి" అని నిరూపించుకుంటున్నారు. గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వచ్చిన సిర్యాదు మేరకు గురువారం నాడు మండుటెండను సైతం లెక్కచేయ కుండా మధ్యాహ్న భోజనం విరామం కూడ లేకుండా వార్డులో గల ఇందిరానగర్ -3,ఇందిరానగర్-4,ఏ ఎస్ ఆర్ కాలనీ,బాపూజీ నగర్,రామకృష్ణ నగర్,నీలకంఠ నగర్,శ్రీనివాస్ నగర్,జై భారత్ నగర్, ప్రాంతంలో ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ సిబ్బందితో కలిసి వార్డులో పర్యటన చేసి విద్యుత్ దీపాలు లేని చోట విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కార్మికులతో కలసి రోడ్డు మీదే మధ్యాహ్నం భోజనం చేసి తదుపరి పనులలో పాల్గొన్నారు. ఈ

సందర్భంగా మాట్లాడుతూ గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో విద్యుత్ దీపాలు లేక ఇబ్బందులకు గురి అవుతున్నామని వచ్చిన సిర్యాదు మేరకు తక్షణమే మురళీనగర్ ఎలక్ట్రికల్ ఏఈ భాగ్య పాలి తో సంప్రదించి వారికి సమస్య వివరించి వారి ద్వారా ఈరోజు విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా నూతన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ నేపథ్యంలో కొన్ని గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిపివేశారు.ఆయా లైన్లలో విద్యుత్ దీపాలు పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరా యథావిధిగా అందించారని అన్నారు.ప్రజలకు ఎటువంటి సమస్య ఏర్పడిన గుడ్ మార్నింగ్ గంకలలో ఫిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వార్డ్ ప్రజల ఇబ్బందులపై సిర్యాదు అందించగానే తక్షణమే చర్యలు చేపట్టిన, మురళీనగర్ ఎలక్ట్రికల్ ఏఈ భాగ్యపాలికు గ్రామస్థుల తరుపున గంకల అభివాదం తెలిపారు. మండుటెండను సైతం లెక్కచేయ కుండా వార్డులో అభివృద్ధి పనులలో పాల్గొని తమ సమస్య పరిష్కారం చూపిన కార్పొరేటర్ గంకల కవితా అప్పారావుకు ఇందిరానగర్ -3, ఇందిరానగర్-4, ఏ ఎస్ ఆర్ కాలనీ, బాపూజీ నగర్, రామకృష్ణ నగర్, నీలకంఠ నగర్, శ్రీనివాస్ నగర్, జై భారత్ నగర్ ప్రజలు గంకలకు మరేవ్వరు లేరు సాటి అని అభినందనలు తెలిపారు.

చందన అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన కళ్యాణ వెంకటేశ్వర స్వామి

గాజువాక, (విశాఖ సమాచారమ్): జివిఎంసి 86 వార్డు లక్ష్మిపురంలో గల శ్రీశ్రీశ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి అల యంలో తొలి ఏకాదశి సందర్భంగా అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వ ర స్వామిని చందన అలంకరణ చేశారు. అలయంలో తెల్లవారుజామున స్వామి వారిని చందనంతో విశేషంగా అలంకరిం చి పూజలు నిర్వహించారు. అర్చకులు ఉదయ కుమార్ నేతృత్వంలో విశేష పూజలు నిర్వహించారు. భారీ ఎత్తున భక్తులు తరలిరావడంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. భక్తు లకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అలయ కమిటీ ప్రతి నిధులు యువీ.రాజా, కెవీఎస్ఎన్. రాజు, కళ్లేపల్లి శ్రీనివాస రాజు, ఎ.సుబ్బరాజు, వాడపల్లి రామచంద్రవర్మ, ఎ.మదువర్మ, సతీష్, జ.రాజ వెంకట సోమరాజు, బి.వ రాహల బాబు, జ.శ్రీరామ్మూర్తి, కె.కనక అప్పా రావు, ఎస్, చంద్రశేఖర్రావు, పి.నారా యణరాజు, గంగవరం గోపి తదితరులు పాల్గొన్నారు. అనంతరం తరంగణి మహిళా భక్త బృందం ఆధ్వర్యంలో పలు గీతాలతో ఆలాపన చేశారు.

నిరుపేదకు కుట్టు మిషన్ అందజేత

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): చారిటీ బాక్సు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కిడ్నీ పేషెంట్ గోవిందరావుకు గురువారం కుట్టు మిషన్ అందజేశారు. ఈయన ఎంపీపీ కాలనీలోని ఓ గ్రూప్ హౌస్‌లో వాచ్మెన్ గా పని చేస్తున్నారు. ఆ గ్రూప్ హౌస్‌లో ఆయనకు మూడు వేలు జీతం. బైలరింగ్ కూడా రావడంతో ఆ జీతం, స్టిచ్చింగ్ లో వచ్చే ఆదాయంతో జీవనం సాగిస్తున్నారు. ఇటీవల అనారోగ్యం బారినపడ్డారు. కిడ్నీలో రాళ్లు పడటంతో నెల రోజుల నుంచి అసుపత్రి చుట్టూ తిరుగుతున్నారు. కాళ్లతో తొక్కే మిషన్ పాడైన కావడం, అది సరిగా పని చేయకపోవడం, కాళ్లతో తొక్కేందుకు ఇబ్బంది పడుతున్నారు. దీంతో మోటార్ ఉన్న ఫోల్డింగ్ మిషన్ ఉంటే కుటుంబానికి కాస్త ఆసరాగా ఉంటుందని ఆయన చారిటీ బాక్సును ఆశ్రయించారు. చారిటీ బాక్సు సభ్యులు సహృదయంతో రూ.11 వేల ఐదు వందల రూపాయల విలువ గల కుట్టు మిషన్ అందజేశారు.

ఈ సందర్భంగా చారిటీ బాక్సు ప్రతినిధి చెక్కా రమాదేవి మాట్లాడుతూ చారిటీ బాక్సు ఎప్పుడూ నిరుపేదలు, నిరాశ్రయుల పట్ల దయతో వ్యవహరిస్తుందన్నారు. గత రెండేళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. నిత్యావసరాల పంపిణీ,

అన్నదానాలు చేస్తూ వస్తున్నామన్నారు. ఇటీవల చారిటీ బాక్సు అభాగ్యుల శాశ్వత ఉపాధే లక్ష్యంగా అడుగులు వేస్తుందని చెప్పారు. అందులో భాగంగా కుట్టు మిషన్ అందజేశామన్నారు. ఇటీవల ఓ దివ్యాంగుడికి నలబై వేలు ఖర్చు పెట్టి వెహికల్కు గాలి కొట్టే ఎయిర్ పిల్లింగ్ మిషన్ ఇచ్చామన్నారు. మరో వారంలో శ్రీకాకుళంలో ఒక కుటుంబానికి కుట్టు మిషన్ అందజేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చారిటీ బాక్సు ప్రతినిధులు దెబోలా శంకరరావు, తాటికొండ కరుణాకర్, మదీనా (మున్నీ), కొంతల శివాజి ప్రసాద్, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

"గ్రాండ్ ఓల్డ్ మాన్ ఆఫ్ ఇండియా" దాదాబాయి నౌరోజీ వర్ధంతి (జూన్ 30)

దాదాబాయి నౌరోజీ బొంబాయి మహానగరంలో 1825 సెప్టెంబర్ 4న ఒక పేద పార్సీ కుటుంబంలో జన్మించారు. తండ్రి జోరాస్టియన్ పురోహితుడు. దాదాబాయి కి 4 సంవత్సరాల వయస్సులో తండ్రి మరణించారు. నౌరోజీ తన ఆత్మకథలో తల్లి గురించి ఇలా వ్రాసుకున్నారు " మా అమ్మ నాకు అమ్మేకాదు, మంచి స్నేహితురాలు, దైవము, మార్గదర్శి ఆమె అడుగడుగునా నన్ను తీర్చిదిద్దింది. ఆమె గుండె నిబ్బరం మరే స్త్రీ లోనూ నేను చూడలేదు. కష్టనష్టాలే కాకుండా అవమానాలు భరించింది. నేను రాత్రల్లో రాయలేనంత మాటల్లో చెప్పలేనంత గొప్పది. నన్ను చిన్నతనంలో ఎవరైనా తిట్టినప్పుడు నా పేదరికం చూసి వేళాకోళం చేసినప్పుడు అమ్మకు చెప్పేవాడిని. అమ్మ ఆ బాధను మనసులో దాచుకుని నాతో మాత్రం ' ఫరవాలేదు నాయనా, నువ్వు బాధపడకు, వాళ్ళు పైకి తిడితే గాలికి, లోపల తిట్టుకుంటే వాళ్లకు తగులుతాయి' అని చెప్పేది. దాదాబాయి చదువు చాలాకాలం పీఠి బడిలోనే సాగింది. తరువాత ఆయన విద్యాభ్యాసం బొంబాయి సొసైటీ స్కూల్ లో సాగింది. లండన్ లో

బారిస్టర్ చదువు పూర్తిచేశారు. తరువాత కాలంలో ఆను చదివిన పాఠశాలలోని ఉపాధ్యాయుడిగా చేరారు. స్టూడెంట్స్ లిటరరీ ఎండ్ సైంటిఫిక్ సొసైటీ అనే సంస్థను స్థాపించి బాలబాలికలలో సృజనాత్మక శక్తిని పెంపొందించడానికి అనేక విధాలా కృషిచేశారు. ప్రత్యేకంగా బాలికల పాఠశాల స్థాపించడానికి ఎంతో కృషి చేసారు. 1851 లో యదార్థవాదీ అనే వార పత్రికను స్థాపించారు. 1855లో వ్యాపారం నిమిత్తం ఇంగ్లాండ్ వెళ్లిన నౌరోజీ అక్కడ 'లండన్ ఇండియన్ సొసైటీ' ని స్థాపించి భారతదేశ పరిస్థితులను అక్కడి వారికి తెలియచెప్పారు. ఇండియా జర్నల్ ని ప్రారంభించి అందులో భారతదేశానికి సంబంధించిన రాజకీయ ఆర్థిక సమస్యలను, భారతదేశంలో తెల్ల దొరలు వేసిన పన్నుల వివరాలు, అందులో ఎంత భాగం లండన్ కి తరలించారు, ఎంత ఖర్చు పెట్టారు లాంటి విషయంలో రాసేవారు. ఇది ఆంగ్లేయుల కంటకింపుగా మారింది.1892లో ఇంగ్లాండ్ పార్లమెంటుకు పోటీచేసి లిబరల్ పార్టీ అభ్యర్థిగా గెలుపొందారు. బ్రిటిష్ పార్లమెంటుకు ఎన్నికైన మొదటి భారతీయుడుగా కీర్తి పొందారు. 1886, 1893, 1906 సంవత్సరాలలో కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఎన్నికైనారు. హోం రూల్ లీగ్ అధ్యక్షులుగా కొంతకాలం పనిచేసారు. వివిధ ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిర్వహించే పోటీ పరీక్షలు ఇంగ్లాండ్ లోనూ , ఇండియా లోనూ ఒకే పర్యాయం జరిపేందుకు వీలు కల్పించే తీర్మానం వీరి కృషి వల్లనే కామర్స్ సభలో నెగ్గింది. " గ్రాండ్ ఓల్డ్ మాన్ ఆఫ్ ఇండియా " గా గుర్తింపు పొందారు. వీరు జూన్ 30, 1917 న మరణించారు.

డా.జొన్నకూటి ప్రమోద్ కుమార్
పైడిమెట్ట 9490833108.

మరోసారి తెరపైకి

ఉమ్మడి పౌర స్మృతి

'ఉమ్మడి పౌర స్మృతి'పై బీజేపీ అనుకున్నది సాధించగలదా? 2024 లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వివాదాస్పద 'ఉమ్మడి పౌర స్మృతి' అంశాన్ని కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి తెరపైకి తీసుకువచ్చారు. ఈ వివాదాస్పద అంశంపై చట్టం చేయగల సంఖ్యాబలం పార్లమెంట్లో బీజేపీకి ఉన్నదా అన్న ప్రశ్న ఇప్పుడు కీలకంగా మారింది.

విద్యుత్ చార్జీలపై ధర్నాల్లో పాల్గొనండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రజలపై భారీగా వేసిన విద్యుత్ ఛార్జీల భారాన్ని వెంటనే రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లు బిగించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, కేంద్ర బిజెపి,రాష్ట్ర వైసిపి ప్రభుత్వాలు విద్యుత్‌ను ప్రయివేటీ కరించే కుట్రలను విడనాడాలని, అదానీ తదితర కార్పొరేట్ల ప్రయోజనాల కోసం సామాన్య, మధ్యతరగతి ప్రజలను, రైతులను, రాష్ట్ర ప్రయోజనాలను బలిపెట్టడం ఆపాలని వామపక్ష పార్టీలు ఈనెల 30న రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సబ్‌స్టేషన్లు కార్యాలయాలు వద్ద ధర్నాలకు పిలుపునిచ్చాయి.

దీనిలో భాగంగా విశాఖజిల్లాలో ఈనెల 30 ఉదయం 10గంటల నుండి భీమిలి, పెందుర్తి, గాజువాక, ప్రాంతాలతోపాటు నగరంలోని ఎపిఇపిడిసిఎల్ సిఎండి కార్యాలయం వద్ద ధర్నాలు జరుగుతాయి. ఈకార్యక్రమంలో విశాఖ ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని సిపిఎం, సిపిఐ, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ, ఎంసిపిఐ జిల్లా కమిటీలు తరుపున విజ్ఞప్తి చేస్తున్నామని ఒక ప్రకటనలో తెలిపారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు, గురుతుల్యులు, గౌరవనీయులు వి.విజయసాయి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ కళింగ వెల్పేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా జోనల్ ఇన్చార్జ్ బెందాళం పద్మావతి బాలకృష్ణ.

వంటర్లపాలెంలో పాల ఉత్పత్తిదారుల నూతన భవనాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు

మాడుగుల: మండలంలోని వంటల పాలెం గ్రామంలో నూతనంగా విశాఖ డైరీ సహకారంతో 4.5 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన పాల ఉత్పత్తిదారుల భవనాన్ని మంత్రి బూడి ముత్యాల నాయుడు, విశాఖ డైరీ వైర్మన్ అడారి ఆనంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ చిన్న సంస్థగా మొదలైన విశాఖ డైరీ ప్రస్థానం నేడు ఈ స్థాయికి చేరుకుందంటే దానికి కారణం స్వర్గీయ అడారి తులసీ రావు కృషి, పాడి రైతుల పట్ల వారికున్న ప్రేమ నిబద్ధత, ఉత్తరాంధ్ర పాడి రైతులకు అతని సేవలు చిరస్మరణీయమని, విశాఖ డైరీ ద్వారా ఎన్నో మౌలిక సదుపాయాలు ప్రజలకు అందిస్తూ వస్తున్నారని మంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. మాడుగుల నియోజకవర్గంలో విశాఖ డెయిరీ సంస్థ తలపెట్టిన ఏ సేవ కార్యక్రమానికైనా తండ్రి తులసి రావు గార్ల పూర్తి అండతో సహాయసహకారాలు అందిస్తారని విశాఖ డైరీ వైర్మన్ అడారి ఆనంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో శిరంరెడ్డి సూర్యనారాయణ, పాల సంఘం అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి జెండా ఆవిష్కరణ మరియు గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమం

ఈరోజు గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తవణంపల్లి మండలం నల్లి కెట్టిపల్లి సచివాలయం పరిధిలోని తెల్ల గుండ్లపల్లి గ్రామంలో వైసిపి జెండాని ఆవిష్కరించారు. తరువాత తెల్ల గుండ్ల పల్లి, తెల్ల గుండ్లపల్లి హెచ్ దబ్బు, తెల్ల గుండ్లపల్లి ఎ3దబ్బూ గ్రామాలలో గడపగడపకి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరిస్తూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో పూతలపట్టు శాసనసభ్యులు ఎం ఎస్ బాబు మరియు మండల నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బక్రీద్ ప్రార్థనలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బక్రీద్ పండుగ సందర్భంగా ఉమెన్స్ కాలేజ్ ఎదురుగా సెంట్రల్ పార్కు ఆవరణలో గురువారం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ఈద్ నమాజ్ ప్రార్థనలు చేశారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు హైదర్ అలీ సింకా మాట్లాడుతూ, నమాజ్ కోసం విఎంఆర్‌డిఎ స్థలం కేటాయించారని వారికి ధన్యవాదాలు తెలిపారు. విశాఖ జిల్లాలో దదు లక్షల మంది ముస్లింలు వున్నారని గుర్తు చేశారు. వక్ఫ్ బోర్డు ఆస్తులు సద్వినియోగం అయ్యేలా చూడాలని కోరారు. అన్ని ముస్లిం ఏరియాల్లో మసీదులు, స్మశానాలు ఏర్పాటు చేయాలని కోరారు.

39 వార్డు కార్పొరేటర్ మహ్మద్ సాదిక్ మాట్లాడుతూ, త్యాగానికి ప్రతీక బక్రీద్ అన్నారు. మనిషి తనలోని చెడు అలవాట్లు వదిలేసుకోవాలని అన్నారు. అల్లాకు ధన్యవాదాలు చెప్పుకుని చేసుకొనే పండగ అన్నారు. అంతకు ముందు ముస్లిం సోదరులు బక్రీద్ సందర్భంగా ఉదుల్ జూహ నమాజ్ ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు మహ్మద్ రహంతుల్లా, షేక్ అహ్మద్ అలి, మహబూబ్ అలీ ఖాన్, మీర్ అబ్బాస్ హుస్సేన్, షేక్ అబ్దుల్ ముస్నీర్, అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

అత్యంత వైభవంగా జగన్నాథుని తిరుగు రథోత్సవం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): శ్రీ సుభద్ర బలభద్ర సమేత జగన్నాథ స్వామి తిరుగు రథోత్సవం గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు లీశెట్టి వెంకట సత్యవతి, విష్ణుమూర్తి దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలను ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు బంకుపల్లి సత్తిబాబు ఆధ్వర్యంలో జరిగిన స్వామివారి ప్రత్యేక పూజలలో ఎంపీ సత్యవతి దంపతులు, వైసిపి పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ పూజలు నిర్వహించి అనంతరం భక్తుల ఆనందోత్సాహాల మధ్య రథాన్ని లాగి రథయాత్రను ప్రారంభించారు. ముందుగా వారికి ఆలయ కార్య నిర్వహణ అధికారి, ఉత్సవ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. నవరాత్రి ఉత్సవాలు పూర్తి అయిన సందర్భంగా ఆలయ మండపంలో భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జాజుల ప్రసన్నలక్ష్మి రమేష్, 81వ వార్డు ఇన్చార్జ్ పీలా రాంబాబు, ఆలయ మాజీ చైర్మన్ దాడి ఈశ్వరరావు, ఆలయ ఈవో కీర్తి ఆదినారాయణ, దేవదాస్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, భక్తులు, పాల్గొన్నారు. పట్టణ సిఐ దాడి మోహన్ రావు ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. రథయాత్ర స్థానిక మళ్ళ వీధి మీదుగా ప్రారంభమై గాంధీ బొమ్మ జంక్షన్, చిన్న నాలుగు రోడ్డ జంక్షన్, అక్కడి నుండి మెయిన్ రోడ్డు గుండా శారదా నగర్ వరకు సాగి, తిరిగి నెహ్రూ చౌక్ జంక్షన్ మీదుగా మెయిన్ రోడ్డు మీద సత్యనారాయణ థియేటర్ మీదుగా గవరపాలెం వీధులలో ఊరేగింపు జరిగిందని నిర్వాహకులు తెలిపారు.

క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8008767633,
7981904385

భీమ్ ఆర్మీ చీఫ్‌పై కాల్పులు జరిపింది ఎవరు?

యోగి ఆదిత్యనాథ్ పాలనలో శాంతిభద్రతలు కరవయ్యాయా?

ఉత్తర ప్రదేశ్‌లోని సహరాన్‌పూర్ లోని దేవ్‌బంద్‌లో ఆజాద్ సమాజ్ పార్టీ (కాన్షీరాం) జాతీయ అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆజాద్‌పై కాల్పుల ఘటనపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

చంద్రశేఖర్‌తో పాటు ఆ వాహనంలో ప్రయాణిస్తున్న డ్రైవర్ మనీష్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ ఎఫ్ఐఆర్‌ను నమోదు చేశారు పోలీసులు.

"చంద్రశేఖర్ ఆజాద్‌పై దాడి చేసిన వారిపై హత్యాయత్నం, నేరపూరిత కుట్ర, ఎస్సీ-ఎస్టీ చట్టం సహా పలు సెక్షన్ల కింద పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు" అని చంద్రశేఖర్ న్యాయవాది రాజేష్ కుమార్ తెలిపారు.తమకు ఎఫ్ఐఆర్ కాపీ అందినట్లు చెప్పారు. దాడికి పాల్పడ్డ వారిని పోలీసులు పట్టుకుంటారని, తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు చెప్పారు.

అసలేం జరిగింది?

చంద్రశేఖర్ ఆజాద్‌పై గుర్తు తెలియని దుండగులు కాల్పులు జరిపారు. ఆయుధాలతో కారులో వచ్చిన కొందరు ఆయనపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో చంద్రశేఖర్ ఆజాద్ తీవ్రంగా గాయపడ్డారని పోలీసులు తెలిపారు.

దేవ్‌బంద్‌లో ఆయన మద్దతుదారుల్లో ఒకరి ఇంటికి వెళ్లి తిరిగివస్తుండగా ఈ దాడి జరిగింది. ఈ సమయంలో ఆయన ఎస్‌యూవీలో ప్రయాణిస్తున్నారు.

'పార్టీ కార్యకర్త ఒకరు ఇటీవల మరణించడంతో దేవ్‌బంద్‌లో ఉండే మృతుడి తల్లిని పరామర్శించడానికి వెళ్లి తిరుగు ప్రయాణమయ్యాం. నేను కారు నడుపుతున్నాను. సాయంత్రం 4.50 గంటలవుతుంది. స్పీడ్ బ్రేకర్ ఉండటంతో కారును నెమ్మది చేశాను. మా ఎడమవైపు తెల్లటి రంగు స్విఫ్ట్ కారు ఒకటి వచ్చి ఆగింది. ఆ తర్వాత టైర్ పేలిపోయిన శబ్దం వచ్చింది. ఆ తర్వాత మనపై కాల్పులు జరుగుతున్నాయని చంద్రశేఖర్ భయ్యా గట్టిగా అరిచారు' అని డ్రైవర్ మనీష్ కుమార్ తెలిపారు.

"మా ఫార్చ్యూనర్ కారులో చంద్రశేఖర్ భయ్యా నా పక్కన కూర్చున్నారు. పార్టీ నేషనల్ కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ బ్రజ్‌పాల్ సింగ్, పార్టీ కార్యకర్తలు కాశీ మౌర్య, సుఖ్విందర్ సింగ్ వెనుకవైపు కూర్చున్నారు. మొత్తంగా మేం ఐదుగురం ఉన్నాం" అని డ్రైవర్ చెప్పారు.

పట్టపగలు ఈ దాడి జరగడంతో విపక్షాలు యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయి. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితులను ప్రశ్నిస్తున్నాయి. చంద్రశేఖర్ ఆజాద్ కాన్వాయ్‌పై మరో వాహనంలో వచ్చిన దుండగులు కాల్పులు జరిపారని సహరాన్‌పూర్ ఎస్ఎస్‌పీ డాక్టర్ విపిన్ తాడా చెప్పారు.

గోవింద నామ స్మరణతో మార్మోగిన దేవాలయాలు

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసి యున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో తొలి ఏకాదశి పర్వదినము సందర్భంగా తెల్లవారు జామున నుంచి భక్తులతో గోవింద నామ స్మరణతో తగు ఏర్పాట్లు చేశామని ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు చెప్పారు.

గురువారం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసి ఉన్న కల్కి వెంకటేశ్వర స్వామి వారి మూలవిరాట్‌కు తెల్లవారుజామున నాలుగున్నర గంటలకు ప్రత్యేక అభిషేకము, అర్చనాది కార్యక్రమంలో భక్తులందరికీ దర్శన సౌకర్యం కలిపించినట్లు చెప్పారు.

కొండ దిగువన గల అలయ క్షేత్రపాలకుడు వేణు గోపాల స్వామి ఉపాలయాలలో నిత్యార్చనలు పూర్తిచేసి భక్తులందరికీ రాత్రి 7 గంటల వరకు దర్శన సౌకర్యం కలిగిస్తున్నట్లు ఆయన చెప్పారు.

దీనిలో భాగంగా గురువారంనేటి సాయంత్రం స్థానిక శ్రీనివాస భక్త సమాజం వారిచే హరినామ సంకీర్తనలతో గిరి ప్రదక్షిణ ఉత్సవముఘనంగా జరుగుతుందని ఆయన చెప్పారు.

ఏటికి సంబంధించిన పూర్తి ఏర్పాట్లు తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఇప్పటికే చేశారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అనేక గ్రామాల నుంచి భక్తులు వచ్చి ప్రత్యేకంగా పూజలు, భక్తి గీతాలు, కోలాటం మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారన్నారు. అలయం అంతా గోవింద నామస్మరణతో మార్మోగింది.

కేంద్రమంత్రులకే ఆ బాధ్యత

బీజేపీలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ

భారతీయ జనతా పార్టీ సార్వత్రిక ఎన్నికలతో పాటు, ఆలోగా జరగనున్న కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల కోసం ఆయుధాలు సిద్ధం చేస్తోంది. ప్రత్యర్థులను ఢీటుగా ఎదుర్కొనే క్రమంలో సంస్థాగతంగా మార్పులకు శ్రీకారం చుట్టింది. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నేర్పిన పాఠాలతో మిగతా రాష్ట్రాల్లో పకడ్బందీగా అడుగులు వేస్తోంది. కర్ణాటకలో రాజకీయ ప్రత్యర్థి కాంగ్రెస్‌కు ధీటైన రాష్ట్ర స్థాయి నాయకత్వం లేకపోవడంతో కేంద్ర నాయకత్వమే ప్రచార బాధ్యతలు భుజానికెత్తుకోవాల్సి వచ్చింది. అయినప్పటికీ ఫలితం లేకపోయింది. మిగతా రాష్ట్రాల్లో ఆ పరిస్థితి తలెత్తకుండా స్థానిక నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు కసరత్తు చేపట్టింది. ప్రధాన మంత్రి అమెరికా, ఈజిప్టు దేశాల పర్యటన సమయంలోనే బీజేపీ అగ్రనాయకత్వం సంస్థాగత మార్పులు, చేర్పులపై విస్తృత కసరత్తు చేపట్టింది. ఈ క్రమంలోనే ఆయా రాష్ట్రాల నేతలను, ఆ రాష్ట్రాలకు చెందిన కేంద్ర మంత్రులను కలిపి కూర్చోబెట్టి మంతనాలు సాగించింది. మార్పులు, చేర్పుల ప్రభావం, పర్యవసానాలపై కూలంకషంగా అధ్యయనం చేసి అంచనాలు రూపొందించింది.

పాలకేంద్రం నూతన డైరెక్టర్లను అభినందించిన బాబి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలోని తుమ్మపాల విశాఖ డైరీ పాలకేంద్రం 2 నూతన డైరెక్టర్లుగా పెంట కోట లక్ష్మి, గుర్దేటి లక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాల కేంద్రంలో రెండు డైరెక్టర్ల పదవీకాలం ముగియడంతో నిర్వహించిన ఎన్నికల్లో వీరు ఎన్నికయ్యారు. తెలుగుదేశం పార్టీ మద్దతుతో ఎన్నికైన డైరెక్టర్లు తుమ్మపాల మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ నేత కర్రి వెంకట సన్యాసినాయుడు (బాబి)ని ఆయన స్వగృహంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని బాబి పుష్ప గుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బాబి మాట్లాడుతూ పాల డైరీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని కోరారు. రైతులు పాలు సరఫరా చేసి జిల్లాలో డైరీ విజయపథంలో నడిచేలా డైరెక్టర్లు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల కేంద్రం అధ్యక్షుడు పెద్దిశెట్టి బద్రినాథ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మాటూరు వెంకటరమణ, పాల సొసైటీ కార్యదర్శి డి. అర్జున్ పాల్గొన్నారు.

'గోవాడ షుగర్స్'లో ఇథనాల్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు

ప్రభుత్వ 85 కోట్లు షేర్ క్యాపిటల్‌గా బదలాయింపు
'గోవాడ షుగర్స్' సమీక్షలో మంత్రి అమర్నాథ్ వెల్లడి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో కో-ఆపరేటివ్ రంగంలో నడుస్తున్న ఏకైక చక్కెర కర్మాగారం గోవాడ సుగర్ ఫ్యాక్టరీ. ఎన్నో ఒడిదుడుకులు తట్టుకుంటూ ఈ సీజన్లో కూడా చెరుకు క్రషింగ్ చేసిన ఈ ఫ్యాక్టరీకి తిరిగి జవసత్వాలు నింపాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ నడుం బిగించారు. ఇందులో భాగంగా గురువారం ఆయన ప్రభుత్వ విప్ ధర్మశ్రీ, జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి, సుగర్స్ కమిషనర్ వెంకటరావు, సుగర్ ఫ్యాక్టరీ ఎండి వీఎస్ నాయుడు తదితరులతో గోవాడ సుగర్ ఫ్యాక్టరీలో సమీక్ష సమావేశం నిర్వహించారు. దీనిపై పలు పర్లాల వారితో మంత్రి మాట్లాడిన తర్వాత ప్లాంట్ స్వయం సాధించే దిశగా ఎటువంటి చర్యలు తీసుకోవాలో చర్చించారు. ఆ తర్వాత ప్లాంట్ లోని వివిధ విభాగాలను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం మంత్రి అమర్నాథ్ కో-ఆపరేటివ్ రంగంలో నడుస్తున్న ఏకైక చక్కెర కర్మాగారం గోవాడ సుగర్ ఫ్యాక్టరీ. ఎన్నో ఒడిదుడుకులు తట్టుకుంటూ ఈ సీజన్లో కూడా చెరుకు క్రషింగ్ చేసిన ఈ ఫ్యాక్టరీకి తిరిగి జవసత్వాలు నింపాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ నడుం బిగించారు. ఇందులో భాగంగా గురువారం ఆయన ప్రభుత్వ విప్ ధర్మశ్రీ, జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి, సుగర్స్ కమిషనర్ వెంకటరావు, సుగర్ ఫ్యాక్టరీ ఎండి వీఎస్ నాయుడు తదితరులతో గోవాడ సుగర్ ఫ్యాక్టరీలో సమీక్ష సమావేశం నిర్వహించారు. దీనిపై పలు పర్లాల వారితో మంత్రి మాట్లాడిన తర్వాత ప్లాంట్ స్వయం సాధించే దిశగా ఎటువంటి చర్యలు తీసుకోవాలో చర్చించారు. ఆ తర్వాత ప్లాంట్ లోని వివిధ విభాగాలను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం మంత్రి అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక గోవాడ సుగర్ ఫ్యాక్టరీలో సుమారు 85 కోట్ల రూపాయలు వర్కింగ్ క్యాపిటల్ పెట్టారని చెప్పారు. రైతులకు సుమారు ఏడు కోట్ల రూపాయలు, ఆలాగే ఉద్యోగుల జీతభత్యాలు, అయిలింగ్ ఖర్చులకు సంబంధించి మరో ఏడు కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందని, ఈ విషయమై తాను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డితో మాట్లాడినప్పుడు, బకాయిలు ఏలైనంత త్వరగా చెల్లించాలని ఆదేశించినట్లు చెప్పారు. ఈ సీజన్లో గోవాడ సుగర్ ఫ్యాక్టరీలో రెండు లక్షల ఇరవై వేల టన్నుల చెరకు క్రషింగ్ జరిగిందని చెప్పారు. కాగా ఫ్యాక్టరీ మిషనరీ రిపేర్లు తరచూ రావడం వలన అధిక మొత్తంలో డబ్బు ఖర్చవుతోందని, ఇది పలు విమర్శలకు తావిచ్చినట్లు ఉందని అమర్నాథ్ అన్నారు. ఎటువంటి ఆరోపణలు రాకుండా ఉండేందుకు ఈ ఖర్చులకు సంబంధించి ఆడిట్ కూడా చేయిస్తున్నామని ఆయన తెలియజేశారు.

ఏటా 5 లక్షల టన్నుల చక్కెరను ఉత్పత్తి చేసే ఈ కర్మాగారం ఇప్పుడు రెండు లక్షల టన్నులకు పడిపోయిందని, ఉత్పత్తి వ్యయం పెరగడమే కాకుండా, జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లో చక్కెర ధరలు ఒడిదుడుకుల్లో ఉండటంతో ఈ చక్కర కర్మగారం మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ ఫ్యాక్టరీ మనుగడ సాగించేందుకు ఇక్కడే ఇథనాల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ప్రభుత్వ ముందు ఉందని అమర్నాథ్ తెలియజేశారు. 2025-26 సంవత్సరానికి గాను దేశంలో 1300 కోట్ల కిలో లీటర్ల ఇథనాల్ అవసరం ఉంది. ఈ నేపథ్యంలో గోవాడ సుగర్ ఫ్యాక్టరీ నుంచి ఇథనాల్ తయారు చేసి విక్రయిస్తే వచ్చే ఆదాయంతో ఫ్యాక్టరీ స్వయం సమృద్ధి సాధిస్తుందని ప్రభుత్వంఆలోచన చేసినట్లు మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. ఈ ఇథనాల్ ప్లాంట్ గోవాడ సుగర్స్ కు జీవన రేఖగా మారే అవకాశం కూడా ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ప్రభుత్వం గ్యారెంటీ ఉంటుందని ఆయన చెప్పారు. ఇప్పటికే ఈ ప్లాంట్ ఏర్పాటు కోసం పర్యావరణ అనుమతులు కూడా కోరామని ఆయన చెప్పారు. కాగా ప్రభుత్వం ఇప్పటికే ఈ కర్మగారానికి ఇచ్చిన సుమారు 85 కోట్ల రూపాయలను ఈ కంపెనీకి షేర్ కాపిటల్‌గా బదలాయించనున్నట్లు అమర్నాథ్ చెప్పారు.

ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో సుగర్ ఫ్యాక్టరీలు అద్భుతంగా పని చేశాయని అన్నారు. ఆయన హయాంలో సుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు బోనస్ లు కూడా ఇచ్చిన దాఖలాలు ఉన్నాయని చెప్పారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం సుగర్ ఫ్యాక్టరీలను పూర్తిగా నాశనం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సుగర్ ఫ్యాక్టరీలను ఆదుకునేందుకు చర్యలు చేపట్టిందని ధర్మశ్రీ చెప్పారు. చెరుకు పంట పండించడం వల్లపెద్దగా రాబడి లేకపోవడంతో రైతులు కూడా దీనిపై పెద్ద ఆసక్తి చూపించడం లేదని, దేశీయ మార్కెట్లలో చక్కర ధరల తరచూ హెచ్చుతగ్గులకు గురవుతున్నాయని ఈ నేపథ్యంలో చెరుకు క్రషింగ్ వల్ల ఫ్యాక్టరీలకు భారీ నష్టమే తప్ప లాభాలు రావడం లేదని ఆయన చెప్పారు. అయినప్పటికీ గోవాడ సుగర్ ఫ్యాక్టరీ కార్మికులను, ఉద్యోగులను, రైతులను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆదుకుంటుందని ఈ ఫ్యాక్టరీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని ధర్మశ్రీ చెప్పారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ ఆవరణలో మంత్రి అమర్నాథ్, విప్ ధర్మశ్రీ మొక్కలు నాటారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8186030813.